విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 5, ఏప్రిల్ 2024 | 8 పేజీలు

ప్రాజెక్టుల గురించి అవగాహన కల్పించిన డా.ఎంవీఆర్

జయంతి సభలో ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సాగునీటి ప్రాజెక్టుల గురించి డా.ఎంవీ రమణారెడ్డి దగ్గర తెలుసుకొని సాగునీరు, ప్రాజెక్టులపై పట్టు సాధించానని కడప ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. డా.ఎంవీ రమణారెడ్డి 80వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సభకు ఎంవీఆర్ తనయుడు మురళీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో కడప ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లా డుతూ డాక్టర్ ఎంవీ రమణారెడ్డితో 12సంతవ్సరాల అనుభవం ఉందన్నారు. తాను ఎంపీ కాకముందే ఎంవీ రమణారెడ్డి దగ్గర ఎన్నో విశయాలు నేర్చుకున్నానని తెలిపారు. రాయలసీమ కన్నీటిగాధ పుస్తకాన్ని చదివానని రాయలసీమలో సాగునీటి, ప్రాజెక్టులపై పట్టు సాధించుకున్నానంటే అందుకు డా.ఎంవీఆర్ కారణం అన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో 11వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉండేదని 44వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచారన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులటేర్ -7లో

ప్రజాస్వామ్యంలో..

ఓటు చాలా విలువైనది

ఓటు మంచి సమాజాన్ని సృష్టిస్తుంది- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలి: జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర- మదనపల్లి : ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. గురువారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి చిత్తూర్ బస్టాండ్ సిటిఎం రోడ్డు మీదగా ఆర్టీసీ బస్టాండ్ కి చేరుకొని బస్టాండ్ సర్కిల్ వరకు 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ.డెమోక్రసీని కాపాడుకోవాలంటే ఒకే ఒక్క ఆయుధం ఓటు అన్నారు. ఒక ఓటు మంచి సమాజాన్ని సృష్టిస్తుందని ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకొనే శక్తి ఓటు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేడు అందర్నీ ఉత్సాహపరిచే విధంగా విద్యార్థులు ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పెద్ద ఎత్తున సిబ్బందిని వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మే 13వ తేదీ జరిగే పోలింగ్ నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్లు, సి విజిల్ యాప్ అందుబాటులోకి తీసుకోవడం జరిగిందని ప్రతి ఒక్కరు సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఎటువంటి ఫిర్యాదులు ఉన్న వెంటనే తెలియజేయవచ్చునన్నారు. ఈ ఎన్నికల ఓటింగ్ శాతం హై రేంజ్ లో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ...జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీస్ -5లో

రాష్ట్రాన్ని ల్యాండ్, శాండ్, లిక్కర్ మాఫియాగా మార్చారు

జగన్ పాలనలో ఒక్క పరిశ్రమ వచ్చిందా, ఉద్యోగాలు ఇచ్చారా

సొంత బాబాయ్‌ని చంపారంటే మనం ఒక లెక్క: నారా భువనేశ్వరి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రాన్ని ల్యాండ్, శాండ్, లిక్కర్ మాఫియాగా మార్చి, రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి వైసిపి పాలన తీరుపై మండిపడ్డారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా కడప చెమ్ముమియా పేటకు గురువారం విచ్చేసిన నారా భువనేశ్వరి, చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్థాపంతో గుండెపోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్త వరద చంద్రాయుడు కుటుంబాన్ని పరామర్శించి, వారి యోగక్షేమాలు తెలుసుకొని, మృతి చెందిన చెంద్రాయుడు చిత్రపటానికి నివాళి అర్పించి, అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మా బలం, బలగం కార్యకర్తలే అని ఆ ధైర్యంతోనే చంద్రబాబు అక్రమ అరెస్టుతో గుండె ఆగిన ప్రతి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శిస్తున్నానని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. చంద్రబాబు అధికారంలో ఉండి ఉంటే, మీ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉండేదని చెప్పారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం ఎలా ఉండేది, జగన్ పాలనతో రాష్ట్రం ఆర్థికం గా దిగజారిపోయిందని, ఒక్క పరిశ్రమ తీసుకు వచ్చారా, నిరుద్యోగులకు ఉద్యోగా లు ఇచ్చారా అని ఆమె ప్రశ్నిం చారు. టిడిపి -7లో

నేటి నుంచి వైఎస్ షర్మిలారెడ్డి పర్యటన

-కడప లోక్‌సభ సెగ్మెంట్‌లో తొలి విడత ప్రచారం

-వారంరోజుల పాటు ప్రజాక్షేత్రంలోకి..

పర్యటనా వివరాలను వెల్లడించిన తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఎన్నికల కదనరంగానికి కాంగ్రెస్‌పార్టీ సై అంటోంది, ఎన్నికల తేదీ సమీపించేకొద్దీ ఆ పార్టీ శ్రేణులు నూతనోత్సా హంతో ముందుకు సాగుతున్నారు. ఇన్నాళ్లూ స్తబ్దతగా ఉన్న కాంగ్రెస్‌పార్టీ వైఎస్ షర్మిలారెడ్డి నేతృత్వంలో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమైంది. ప్రజాగళం, మేమంతా సిద్ధం పేరిట ప్రచారం సాగిస్తున్న టీడీపీ, వైసీపీలకు పోటాపోటీగా సభలు నిర్వహించేందుకు కాంగ్రెస్‌పార్టీ నరంజామా సిద్ధంచేసుకుంది. కడప లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలల్లో శుక్రవారం నుంచి ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి బస్సు యాత్ర ప్రారంభంకానుంది. తొలి విడత ప్రచారంలో భాగంగా షర్మిలారెడ్డి తో పాటు పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి కూడా పర్యటలో పాల్గొనన్నారు. షర్మిలారెడ్డి పర్యటనా వివరాలను శుక్రవారం వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో తులసిరెడ్డి మీడియాకు వివరిం చారు. శుక్రవారం బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని కాశినాయన మండలంలోని ఆమగంపల్లి వద్ద ఉదయం 9.30గంటలకు పర్యటన ప్రారంభమవుతుంది. ఈ పర్యటనలో ఇటుకలపాడు, -7లో

ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉల్లంఘన

యధేచ్ఛగా జగన్ మార్క్- అవ్వ తాతల చేతిలో సీఎం చిత్రంతో కూడిన ఫోటో

ఎన్నికల నిబంధన ఎక్కడ- సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకుంటాం: మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం మాధవరం గ్రామ సచివాలయం-2 నందు గురువారం అవ్వ తాతలు ప్రతినెలా అందించే పింఛన్ కోసం వృద్ధులు వికలాంగులు భారీ ఎత్తున గ్రామ సచివాలయానికి చేరుకున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వాలంటరీ వ్యవస్థ పక్కన పెట్టడంతో గ్రామ సచివాలయంలో తీసుకోవాలని ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం పింఛన్ కోసం ఉదయం 8 గంటల నుండి వేచి చూశారు. పింఛన్ కోసం వచ్చిన వృద్ధులు వికలాంగుల చేతుల్లో జగన్ ఫోటోతో ఉన్న పింఛన్ బుక్కులు దర్శనమిచ్చాయి. సిబ్బంది రావడంతో ఒక్కసారిగా అందరూ గ్రామ సచివాలయంలోకి జగన్ ఫోటోతో ఉన్న పాసుబుక్కులతో సచివాలయంలోకి వెళ్లారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలను తుంగలో తొక్కుతూ అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నట్టుగా సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజా సంఘాల ఆగ్రహం వ్యక్తం చేశాయి. సిద్ధవటం మండలంలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందా లేదా అని ఇటీవలే జ్యోతి గ్రామంలో ముఖ్యమంత్రి వాల్ పోస్టర్లు దర్శనం కావడం, నేడు గ్రామ సచివాలయం మాధవరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బొమ్మతో ఉన్న పింఛన్ పాసు బుక్కులు దర్శనం కావడం ఎలక్షన్ కోడ్ అమలు ఉల్లంఘన బహిరంగంగా జరుగుతున్న అధికారులు చర్యలు ఎక్కడ అని ప్రతిపక్ష పార్టీలు ధ్వజమెత్తాయి. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరపాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు వివరణ కోరగా మాధవరం గ్రామ సచివాలయం2 నందు జరిగిన విషయంపై ముఖ్యమంత్రి చిత్రపటంతో కూడిన పింఛన్ పాసుబుక్కులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు తెలియజేశారు.

ముందస్తు ఉగాది సంబరాలు

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం మండలం కోవరంగుట్ట పల్లి పాఠశాలలో గురువారం ఉగాది ముందస్తు సంబరాలను సీనియర్ ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. రాబోవు నూతన తెలుగు సంవత్సరం క్రోధి నామ సంవత్సరం. అలాగే పాఠశాల వార్షికోత్సవం పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణమంత విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయినిలు కలిసి రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. అదే విధంగా పాఠశాలను మామిడితోరణాలతో, కొబ్బరి ఆకులతో అలంకరించడంతో ఉగాది శోభ సంతరించుకుంది. అనంతరం ప్రధానోపాధ్యాయులు రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల ఆధ్వర్యంలో గణపతి, సరస్వతి, లక్ష్మి పూజలను నిర్వహించారు. తరువాత ఉగాది పండగ ప్రాశస్త్యాన్ని వివరిస్తూ రాబోయే నూతన తెలుగు సంవత్సరాది క్రోధి నామ సంవత్సరంలో విద్యార్థులందరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని.అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందదాయకంగా ఉండాలని ఆశీస్సులు దీవెనలు అందచేస్తూ విద్యార్థులకి తీపు, పులుపు, చేదు, వగరు, కారం, ఉప్పు వంటి షడ్రుచులతో కూడిన ఉగాదిపచ్చడిని పంపిణి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు .ప్రశాంతి, లక్ష్మి గౌరీ అంజలి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ గంగా మహేష్, శ్రీధర్ రెడ్డి, సిఆర్ పి సురేంద్ర నాద్ రెడ్డి సుబ్బారాయుడు,అంగన్వాడీ టీచర్స్ సుబ్బలక్ష్మి, మమత పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని నేతాజీ సర్కిల్ బంగ్లా వద్ద నూతన చలివేంద్రాన్ని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం ధర్మకర్త డాక్టర్ భయ్యా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ పశుసేవే పరమాత్మ సేవా అందరిలో దైవాన్ని చూడాలని తరువాత నీలో దైవాన్ని చూడాలంటే ఇతరులకు దానం చేయాలని నీళ్లదానం అన్నదానం వస్త్ర దానం చేస్తే కలియుగంలో పుణ్యం లభిస్తుందని ఆయన అన్నారు. రోజురోజుకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నదని చల్లని మజ్జిగ వారానికి రెండుసార్లు చల్లని నీళ్లు రెండు మాసాలు నేతాజీ సర్కిల్ నందు చలివేంద్రం వద్ద తమ కార్యకర్తలు ప్రజలకు దాహం తీరుస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి తాసిల్దార్ బి జయన్న, శ్రీ చౌడేశ్వరి డ్రింకింగ్ వాటర్ ధర్మకర్త పల్లా రఘుపతి, డాక్టర్ జెబి వెంకటేశ్వర్ రెడ్డి, భగవద్గీత ప్రచారకులు స్వామి శ్రీ సత్యనారాయణ మూర్తి, రాయచోటి తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాజా మహినుద్దీన్

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : కడప జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాజా మహినుద్దీన్ను జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అన్వర్ భాష నియమించారు. ఈ నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలి, రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఖాజా మాట్లాడుతూ నా ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర మీడియా చైర్మన్ ఎన్.తులసి రెడ్డికి, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్వలి కి, రాష్ట్ర మైనార్టీ చైర్మన్ దాదా గాంధీకి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్కి, జిల్లా అధ్యక్షులు అన్వర్ బాషాకి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరిపుల్లాకి కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీల సమస్యపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీకి బలోపేతానికి కృషి చేస్తానని ఖాజా మొహిద్దిన్ తెలిపారు.

వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేఖం కాదు

విశాలాంధ్ర-రామాపురం: వాలంటీర్ వ్యవస్థ తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని తెదేపా రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి గురువారం అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాలు చేసే వాలంటీర్లకు టీడీపీ వ్యతిరేకమని వాలంటీర్లకు రాబోయే ఎన్డీఏ ప్రభుత్వం న్యాయం చేస్తుందని అన్నారు. వాలంటీర్లను రెచ్చగొట్టడం ద్వారా వైఎస్సార్సీపీ రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులే పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తిస్థాయి ఉద్యోగులు కాని వాలంటీర్లను కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల మంది సిబ్బంది ఉన్నారని. గ్రామంలో సగటున 45 మంది పింఛన్ హోల్డర్లు ఉన్నారన్నారు.రోజుకు 20 పింఛన్లు ఇస్తే ఇంటింటికీ వెళ్లి రెండు రోజుల్లో మొత్తం పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తవుతుందనితెలిపారు. పేదలు, వృద్ధులు, వికలాంగుల పింఛన్లతో జగన్ రెడ్డి కొత్త డ్రామా ఆడుతున్నారన్నారు. 1984లో ఎన్టీ రామారావు రూ.30 రూపాయలతో ఈ పింఛన్ పథకాన్ని ప్రారంభించారని 2014లో చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత రూ.200 పింఛన్ ను రూ.2వేలకు పెంచారన్నారు. ఏడాదికి రూ.250 పెంపుతో జగన్ రెడ్డి ఐదేళ్లలో కేవలం రూ. వెయ్యి పెంచారాన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4వేలు పింఛన్ ఇస్తామన్నారు. పింఛన్ల పంపిణీ విషయంలో జగన్ ప్రభుత్వం నీచ రాజకీయాలు చేస్తోందని 2000 పింఛన్ ఇస్తూ అన్న క్యాంటీన్లు ప్రారంభించి రాష్ట్రంలోని నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. జగన్ రెడ్డి జీవితమంతా బూటకపు రాజకీయాలు, డెడ్ బాడీ పాలిటిక్స్, బూటకపు ప్రచారాలే చేస్తున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇంటింటికీ తిరిగి రూ.4 వేల పింఛన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందాని అన్నారు.

నాలుగో రోజులు కావస్తున్న ప్రభుత్వం దగ్గర నిధులు లేవు పింఛన్లు ఇవ్వడం లేదు, ఉద్యోగులకు జీతాలు లేవు. వివేకా హత్య, కోడి కత్తి డ్రామాలు ఆడి సానుభూతితో అధికారంలోకి జగన్ రెడ్డి వచ్చారని. ప్రతిపక్షాలను దూషించేందుకే వైఎస్సార్సీపీ పింఛన్ల పంపిణీని నిలిపివేసిందన్నారు. ఏపీలో రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పోలవరం ప్రాజెక్టును టీడీపీ 72 శాతం పూర్తి చేసిందని టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2020 నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మూడు పంటలకు నీరు అందించేదే అన్నారు.

కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -బద్వేలు : నియోజకవర్గంలోనే మొట్టమొదటిసారిగా ఆధునిక సాంకేతిక వైద్య పరికరాలతో ఏర్పాటు చేసిన కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ నేత్ర వైద్యులు, మెడివిజన్ కంటి వైద్యశాల చైర్మన్ డాక్టర్ కె. రవి కుమార్ రెడ్డిప్రజలకు తెలిపారు. పట్టణంలోని మైదుకూరు రోడ్డులో డాక్టర్ బి. తేజస్వి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తేజ కంటి ఆసుపత్రిని డాక్టర్ కె.రవి కుమార్ రెడ్డి బద్వేలు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కె.విజయమ్మ , బద్వేలు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కె.రితేష్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ కె.రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ అరవింద కంటి వైద్యశాల, మధురై నందు విశేష అనుభవాన్ని గడించిన డాక్టర్ బి. తేజస్వి బద్వేల్ పట్టణంలో నూతన సాంకేతిక పరికరాలతో కూడి న కంటి వైద్యశాలను ప్రారంభించడం సంతోషదాయకమని తెలిపారు. డాక్టర్ తేజస్వి మాట్లాడుతూ ఈ వైద్యశాల ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటుందని, దూర ప్రాంతాలకు వెళ్లకుండా కంటి వైద్య సేవలను బద్వేలు పట్టణంలోనే పొందవచ్చని, పట్టణవాసులు, పరిసర గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రామలక్ష్మి రెడ్డి చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ డి.శ్రీనివాసులు రెడ్డి, బి రఘునందన్ రెడ్డి బిజివేముల వీరారెడ్డి విద్యాసంస్థల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పలువురు బద్వేలు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

పింఛన్‌కు కోసం వెళుతూ వృద్ధురాలు రాజమ్మ మృతి

విశాలాంధ్ర -మదనపల్లి : నిమ్మనపల్లి మండలం రాచివేటి వారి పల్లి గ్రామంలో సామాజిక భద్రత పింఛను తీసుకోవడానికి వెళుతూ రాజమ్మ అనే మహిళ రోడ్డుమీదనే పడి చనిపోవడం దురదృష్టకర మైన విషయం దీనిని ప్రభుత్వ హత్యగా మేము అభివర్ణిస్తున్నాం జగన్మోహన్ రెడ్డి రాజకీయానికి ఆమె బలైపోయింది వాలంటీర్ల ద్వారా ఇస్తున్న పింఛన్లను ఎన్నికల కమిషన్ యువ వద్దని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించిన ప్రభుత్వం పెడచెవిన పెట్టి కేవలం రాజకీయ లబ్ధి కోసం చంద్రబాబు నాయుడు పింఛన్లు ఇవ్వనివ్వకుండా చేసినాడు అని నెపం మోపుతూ సచివాలయాల వద్ద ఇవ్వాలని నిర్ణయించడం అవివేకమైన చర్య కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వం ఈ దుస్సహానికి తెగబడింది గత తెలుగుదేశం ప్రభుత్వంలో పంచాయతీ సెక్రటరీ ఒక్కడే గ్రామంలోని ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇంటి వద్దకే చేర్చేవారు వాలంటీర్ల వ్యవస్థ తెచ్చిన తర్వాత పింఛన్లను పంపిణీ చేస్తున్నారు సాక్షి పేపర్ లోనే బ్యాంకులకు ప్రభుత్వం సెలవు ఉన్నందువలన మూడవ తేదీ నుంచి పింఛన్లు ఇస్తామని రాశారు ఆలోగా వాలంటీర్ల వ్యవస్థను పింఛన్లు ఇవ్వకుండా ఎలక్షన్ కమిషనర్ ప్రభుత్వం రాజకీయంగా వాడుకోవాలని చూసింది ఈ క్రమంలో రాష్ట్రంలో ముగ్గురు చనిపోయారు మండు వేసవిలో ప్రజలను ఇబ్బంది పెట్టడానికి తద్వారా ప్రతిపక్షాల పైన నెపం నెట్టడానికి ప్రభుత్వం చేసిన కుట్ర ఇది పింఛన్లకు చెల్లించాల్సిన డబ్బులను కాంట్రాక్టులకు దోచిపెట్టి ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిపోవడంతో ప్రభుత్వం రోజువారి ఆదాయాన్ని పింఛన్దారులకు పంచడానికి ఆలస్యం అవుతున్నందుకు సర్దుబాటు చేస్తున్నది. ఈ విషయాలు ప్రజలందరూ గుర్తించి విజ్ఞప్తి చేస్తున్నాం గ్రామ కమిటీ అధ్యక్షులు బొంత మల్లికార్జున మనోహర్ రెడ్డి రాజన్న శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన సచివాలయ ఉద్యోగి

విశాలాంధ్ర-పులివెందుల: ఓ సచివాలయ వికలాంగ ఉద్యోగి పెన్షన్ పంపిణీలో మానవత్వం చాటుకున్నారు. పెన్షన్ సొమ్ము ఇంటి వద్దకే వెళ్లి అందజేసి శభాష్ అనిపించుకున్నారు. నడవలేని పెన్షన్ లబ్దిదారుడికి సొమ్ము అందజేసి ప్రతిపక్షాల విమర్శలకు చెక్ పెట్టారు. వివరాలిలా వున్నాయి. పులివెందుల పట్టణంలోని బయమ్మ సచివాలయంలో బి బాల వెంకటేష్ వెల్ఫేర్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ అసలు విషయం ఏమిటంటే పెన్షన్ సొమ్ము అందజేసిన ఆయన కూడా నడవలేని వారే. ఈ సందర్భంగా బాలవెంకటేష్ మాట్లాడుతూ ఎండాకాలంలో అసలే ఎండలు భగ్గుమంటున్న వేళ నడవలేని వృద్ధులు, అవ్వా తాతలు ఇబ్బంది పడకూడదని అటువంటి వారు ఎవరైనా ఉంటే వారి ఇంటి వద్దకే వెళ్లి పింఛను ఇవ్వాలన్న ప్రభుత్వ సూచన, సలహాలు పాటించాల్సిన కర్తవ్యం మనపై ఉందన్నారు. మున్సిపల్ కమీషనర్ రమణా రెడ్డి ఆదేశాల మేరకు తన వికలత్వాన్ని, తారెత్తిస్తున్న ఎండలను సైతం లెక్కచేయ కుండా అవ్వా తాతలకు పింఛను పంపిణీ చేశానని వెల్లడించారు. పైగా నడవలేని వారికి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ అందజేయడం తాను అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

పెన్షన్లు తనిఖీ చేసిన ఎంపీడీఓ రామచంద్రా రెడ్డి

విశాలాంధ్ర -వీరబల్లి : మండలంలో వివిధ సచివాలయాలలో ప్రజలకు పెన్షన్లు పంచే కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి ప్రారంభించారు. అందులో భాగంగా సంగం వాండ్ల పల్లి పెద్దివీడు సచివాలయంను సందర్శించి లేవలేని వాళ్లను లైన్లొ నిలపడలేని వాళ్లను గుర్తించి అధికారులను వాళ్ల దగ్గరికే తీసుకొచ్చి దగ్గరుండి పెన్షన్లు ఇప్పించడం జరిగింది. ప్రజలు సంయమనం పాటించి పెన్షన్లు తీసుకోవాలసిందిగా మనవి చేసారు.

అభిషేక్‌రెడ్డి ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం రామన్నూతపల్లి గ్రామంలో గురువారం వైసీపీ వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభిషేక్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం విచ్చేసిన అభిషేక్‌రెడ్డికి వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అభిషేక్‌రెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చేనెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్, అదే విధంగా కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర -మదనపల్లి : ములకలచెరువు మండలంలోని సోంపా ల్యం పంచాయతీ, చిటి మిరెడ్డిగారిపల్లి గ్రామం, వేపల బీడు అడవిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడాన్ని గురు వారం మధ్యాహ్నం స్థానిక పశువుల కాపరులు గుర్తించారు. మృతిపై మొలకలచెరువు ఎస్ఐ తిప్పే స్వామి కథనం మేరకు.. మండలం లోని సోంపాలెం పంచాయతీ, చిటిమిరెడ్డిగారిపల్లి సమీపంలోని వేపలబీడు అడవిలో సుమారు 50ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి చని పోయి కుళ్ళిన స్థితిలో ఉండటాన్ని స్థానిక పశువుల కాపర్లు గుర్తిం చారు. సమాచారం అందుకున్న ఎస్ఐ తిప్పేస్వామి వెంటనే ఘటన స్థలంకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పంచినామా అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పాఠశాలకు పరికరాలు వితరణ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం ఎన్.ఎర్రబల్లి గ్రామపంచా యతీ పరిధిలోని సుంకుల గారిపల్లె మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన బాపట్ల జిల్లా పర్చూరు మండలం వీరన్న పాలెం గ్రామానికి చెందిన ప్రస్తుతం అమెరికాలో స్థిరపడిన గోరంట్ల వాసు బాబు ఆర్థిక సహాయంతో సుమారు 25 వేల విలువగల బోధన సామగ్రి మరియు సైన్స్ ప్రయోగశాల పరికరాలను పాఠశా లకు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి నాగ పద్మలత చేతుల మీదుగా బోధన మరియు మరియు సైన్స్ ప్రయోగశాల పరికరాలకు ప్రారంభోత్సవం చేయడం జరిగింది.అనంతరం పాఠశాల ఆవరణం లో ప్రధానోపాధ్యాయులు మైనవు రెడ్డి నాగలక్ష్మి దేవి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నాగ పద్మలత మాట్లాడుతూ గోరంట్ల వాసు బాబు అమెరికాలో స్థిరపడి నప్పటికి మాతృదేశం మీద మమ కారంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పురోగతికి బోధన మరియు సైన్స్ పరికరాలను పాఠశాలకు వితర ణ చేయడం చాలా సంతోషదగ్గ విషయమని, గ్రామంలోని యువత యువకులు స్వచ్చందంగా ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి గా విచ్చేసిన మండల ఉప విద్యాశాఖ అధికారి నరహరి శర్మ మాట్లాడు తూ పాఠశాలకు బోధన సామగ్రి సైన్స్ ప్రయోగశాల పరికరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, మరియు సుంకులవారిపల్లె కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

వాలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదు

విశాలాంధ్ర-చెన్నూరు : వాలంటీర్ వ్యవస్థ కు తెలుగు దేశం పార్టీ వ్యతిరేకం కాదు అని, రాజకీయాలు చేసే వాలంటీర్ కు టీడీపీ వ్యతిరేకం అని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లను రెచ్చ గొట్టి వైస్సార్ సీపీ లబ్ది పొందాలని చూస్తుందని టీడీపీ ప్రభుత్వం రాగానే వాలంటీర్ల న్యాయం చేస్తామన్నారు. ఎన్టీఆర్ వృద్ధులకు పెన్షన్ పతకాన్ని 35 రూ. తో ప్రారంభిస్తే చంద్రబాబు నాయుడు దాన్ని 200 రూ.నుండి 2000 రూ. చేశాడన్నారు. గ్రామ వార్డు సచివాలయాల్లో 1.26 లక్షల ఉద్యో గులు ఉన్నారు. ఒక ఉద్యోగి రోజుకు 20 మందికి పెన్షన్ పంచితే రెండు రోజుల్లో పూర్తవుతుందని స్పష్టం చేశారు. ఏడాదికి 250 రూ. పెంచి ఐదు సంవత్సరాలలో జగన్ మోహన్ రెడ్డి 1000 పెంచారని, టీడీపీ ప్రభుత్వం వచ్చాక 4000/- రూ పెన్షన్ పెంచుతామన్నారు. వృద్ధాప్య పెన్షన్ విషయంలో జగన్ సర్కార్ నీచ రాజకీయాలు చేస్తుందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం లో 2000 రూ.పెన్షన్ ఇస్తూనే పేదవాడికి 5 రూ.కే అన్నా కాంటీన్ ద్వారా కడుపు నింపామన్నారు. ప్రతిపక్షాలను దూషించడానికే వైస్సార్ ప్రభుత్వం పెన్షన్లు పంచలేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శివారెడ్డి, డాక్టర్ ఆదర్శ రెడ్డి, బీసీ అధ్యక్షులు ఆటో బాబు, చలపతి, షబ్బీర్ హుస్సేన్, బాషా, భవాని ఆచారి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఎస్ఎంఎస్ మార్ట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అన్నివర్గాల ప్రజల కు అందుబాటులో ఎస్ ఎం ఎస్ మార్ట్ ప్రజల మన్ననలు పొందా లని ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష మేయర్ సురేష్ బాబు ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిలు అన్నారు. గురువారం నగరంలోని కాగితాల పెంట లో దర్బార్షా వలి ఎస్ ఎం ఎస్ మార్ట్ రెండవ బ్రాంచ్ ను ప్రారం భించారు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మంచి క్వాలిటీ క్వాంటిటీ ఇచ్చి ప్రజల మన్ననలు పొందాలన్నార .అనంతరం దర్బా ర్షా వలి మాట్లాడు తూ మా కస్టమర్ల అభిరుచుల మేరకు రెండవ బ్రాంచ్ ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. మా వద్ద ప్రారంభోత్సవ సంద ర్భంగా డిస్కౌంట్ ధరలతో ప్రజల కు అందించ నున్నామని స్వచ్ఛమైన నాణ్యమైన నిత్యవసర సరుకులు మా ప్రత్యేకత అన్నారు హోమ్ డెలివరీ సదుపాయం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ కన్వీనర్ బి హెచ్ ఇలియాస్ ,యూఎస్ మహల్ అధినేత ఉస్మాన్,ఉమైర్, అల్లా బకాష్, జమాల్ వలి, రెడ్డి ప్రసాద్, రామకృష్ణారెడ్డి, రాజశేఖర్, షఫీ ,బాలస్వామి రెడ్డి, ఐస్ క్రీమ్ రవీంద్రనాథ్ రెడ్డి, ఎల్లారెడ్డి ,ఎన్నారై బాబు, మొహిద్దీన్ సాహెబ్, నూర్ అహ్మద్, రియాజ్అహ్మద్ ,అబ్దుల్, హరీష్ ,అన్సర్ భాష ,బంగారు నాగయ్య యాదవ్, దర్బార్ , స్నేహి తులు కుటుంబ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

వైసీపీ నుండి టీడీపీలోకి 60 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు మండలం చల్లపసాయ పల్లె గ్రామపంచాయతీ లోని మనే రాంపల్లి గ్రామం నందు వైఎస్ ఆర్సిపి నాయ కులు పెద్ద భోగాది, చిట్టిపోయిన సుబ్బకృష్ణ, ఆంజనే యులు, గంగాధర్, భాస్కర్, బాలయ్య, గంగరాజు, మరియు వారి అను చర వర్గం వారి కుటుంబ సభ్యులు ఈరోజు తెలుగు దేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగి నది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోరెడ్డి వెంకట రమణారెడ్డి, జనసేన మైదు కూరు నియోజకవర్గం ఇంచార్జ్ పందిటి మలహోత్ర బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ మాచనూరు సుబ్బ రాయుడు రాంబాబు, హుస్సేన్నా, వహాబ్, సంజీవరెడ్డి మల్లయ్య, రఘునాథ నాయుడు, ప్రతాప్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

రంజాన్‌ను సుఖసంతోషాలతో జరుపుకోవాలి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : రంజాన్ పండగ సంతో షాలతో జరుపుకోవాలని బద్వేల్ యువ నాయకులు దేవసాని ఆదిత్యా రెడ్డి ఆకాంక్షించారు. గురువారం పోరుమామిళ్ల పట్టణంలోని ఉస్మాన్ అలీ మదరస నందు బద్వేల్ పట్టణంలోని మాస్క్ కమిటీ అధ్యక్షులు షేక్ అల్లా బకాష్ వారి ఆధ్వర్యంలో 175 మందికి ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండుగకు కావలసిన నిత్యవసర వస్తువులు, బియ్యము తదితర సామాగ్రిని ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమం గురించి బద్వేల్ టౌన్ మాస్క్ కమిటీ అధ్యక్షులు షేక్ అలా బకాష్ మాట్లాడుతూ దివ్య ఖురాన్ అవతరిం చిన ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఈ పవిత్ర రమ్యాన్ మాసంలో ప్రతి ఒక్కరూ ముస్లిం సోదరులం దరూ ఆర్థికంగా సంతోషంగా ప్రతి ఒక్కరూ రంజాన్ పండగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బద్వేల్ యువ నాయకులు ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ పోరుమామిళ్ల మరియు బద్వేల్ పట్టణ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరు ముస్లిం సోదర సోదరీమణు లు సోదర భావంతో ఐక్యమత్యంతో ఆనందంగా సంతోషంగా ఈ పండగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల వైస్ ఎంపీపీ సి.భాష, ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్, నరసింహులు, కో ఆప్షన్ నెంబర్ అల్లా, ఎంపీటీసీ ఇషాక్, రవిచంద్ర రెడ్డి, పుల్లారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, రుద్రవరం రాము కార్యక్రమా న్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ ముస్లిం సోదరులు మౌలాలి, ఉమా ట్రావెల్స్ మహబూబ్ బాషా, జెసిబి ఖాదర్ బాషా, ఎస్ కరీముల్లా, ఎస్ఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గొర్ల వారి రిసెప్షన్ వేడుక

విశాలాంధ్ర-అట్లూరు : బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్డు ఆంజనేయ నగర్‌లో నివాసం ఉంటున్న గొర్ల లక్ష్మీదేవి, కీర్తిశేషు లు గొర్ల వెంకట సుబ్బారెడ్డి దంప తుల కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుక బద్వేల్ నెల్లూరు రోడ్డు రాఘవేంద్ర గ్రాండ్ ఫంక్షన్ హాల్లో బుధవారం, గురువారం ఘనంగా జరిగింది. నూతన దంపతులైన గొర్ల శ్రీనివాసులు రెడ్డి, సుప్రజలను ఎమ్మెల్సీ డిసీ గోవింద రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, మాజీమార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కరెంట్ రమణారెడ్డి హాజరై ఆశీర్వదించడంతో పాటు శుభాకాంక్షలు తెలిపారు. కీర్తిశేషులు కేశంపల్లి గాజులపల్లి భాస్కర్ రెడ్డి, అట్లూరు మండలం రెడ్డిపల్లి గ్రామ నివాసి అయిన కొండ్రెడ్డి పెంచల్ రెడ్డి ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకుడిగా మరియు కువైట్ ఎన్నారై గామంచి గుర్తింపు పొంది ఉండడంతో రిసెప్షన్ వేడుకకు వైఎస్ఆర్సిపి నాయకులు సన్నిహితులు పుర ప్రముఖు లు శ్రేయోభిలాషులు బంధుమిత్రులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం రాత్రి రిసెప్షన్‌లో పాటకచేరి ఆర్కెస్ట్రా ప్రత్యేక ఆకర్షనుగా నిలిచి చూప రులను ఆకట్టుకుంది. ఆహు తులకు విందు భోజనం ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, డిష్ ప్రతాప్ , మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, ఎద్దారెడ్డి, గాజులపల్లి కేశవ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వంకెల పెద్ద పోల్ రెడ్డి, కౌన్సిలర్ దుద్దుకూరు. సత్యం, మాజీ మం డల అధ్యక్షుడు బాలమునిరెడ్డి, అట్లూరు మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, బద్వేల్ మాజీ మండలాధ్య క్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, బద్వేల్ మాజీ మండల అధ్యక్షుడు బోడపాడు రామసుబ్బారెడ్డి, సంద్ర శ్రీనివా సులు యాదవ్, నాగం లక్ష్మి నరసా రెడ్డి, కొండ్రెడ్డి లక్ష్మిరెడ్డి, సుబ్బారెడ్డి, బోవిల్ల అబ్బిరెడ్డి గారి నరసింహారెడ్డి, టీవీఎస్ రవిరెడ్డి, అట్లూరు మండల మాజీ పార్టీ అధ్యక్షుడు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి, కెవి సుబ్బారెడ్డి, మెట్టుకూరు శివారెడ్డి, బూసి గంగాధర్ రెడ్డి, చింతం రెడ్డి రామ చంద్రారెడ్డి, మన్యం జయరాం రెడ్డి,బంధుమిత్రులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్: ఎస్ఐ

విశాలాంధ్ర-గాలివీడు: క్రమశిక్షణ తోనే విధ్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అని గాలివీడు ఎస్.ఐ వెంకట ప్రసాద్ అన్నారు.గురువారం స్థానిక గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో యుకేజి నుండి ఒకటవ తరగతికి వేళ్ళు విధ్యార్థులకు, 5వ తరగతి నుంచి 6 వతరగతి కి ప్రమోట్ అయ్యే విద్యార్థులకు కాన్వొకేషన్ సర్టిఫికేట్ల ప్రదానోత్సవంకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేటి బాలలే రేపటి పౌరులు అని, చిన్నప్పటి నుంచి విద్యార్థులు బాగా కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ వుంటుందని ఉన్నత చదువులు పూర్తయ్యాక ఉన్నత స్థానాల్లో వుండి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశా లకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిం చారు.అనంతరం పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మాన్యుల్, సైజు థామస్‌లు మాట్లా డారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లిక్షన్,కో ఆర్డినేటర్ రేవతి, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలు మెచ్చిన నేత అంబేద్కర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ మరియు చైతల్య ఆధ్వర్యం లో ప్రపంచ మేధావి భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాలు లో భాగంగా పాత కడపలో మహిళలుకు పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన బహుమతులను ప్రముఖ వైదులు కీ.శే. డాక్టర్ ఖలీల్ బాషా కుమారుడు డాక్టర్ సోహైల్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి భారత రాజ్యాంగం అందించిన హక్కుల ప్రధాత అంబేద్కర్ అయన అన్ని వర్గాలకు చెందిన వారు ప్రపంచం మెచ్చిన నేత అయన ప్రసాదించిన రాజ్యాంగము ద్వారానే నేడు పరిపాలన సాగుతోంది అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో జై భీమ్ మాల మహాసేన సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

రామాలయంలో ఆకేపాటి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లి : రాయవరం జంగంపల్లి గ్రామంలో శ్రీ సీతా రాములు విగ్రహ ప్రతిష్టలో సంబెట నాగ తులసయ్య ఆహ్వానం మేరకు జిల్లా పరిషత్ చైర్మన్ మరి యు రాజంపేట శాసనసభ అభ్యర్థి ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకుడు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ అజంతమ్మ సీతారాముల విగ్రహ ప్రతిష్ట ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి వెంట మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, రహిమాన్ ఖాన్, పార్టీ నేతలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర-రాజంపేట : క్రీడలతో ఆరోగ్యము సాజీర కద్ర త్వంతో పాటు మానసి క వికాసం లభిస్తుందని అన్నమాచార్య కళాశాల వైస్ చైర్మన్ చొప్ప యల్లారెడ్డి పేర్కొన్నారు. బోయినపల్లి లోని అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్-2024 తేడా పోటీలు ముగింపు ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహిం చారు. వివిధ క్రీడలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కళాశాల వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి, కోశాధికారి అభిషేక్ రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలతలు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ఏదో ఒక రకమైన క్రీడలలో పాల్గొనాలని, అది శరీరానికి మంచి వ్యాయామాన్ని ఇవ్వడంతో పాటు విద్య, ఉపాధి రంగాల లో కూడా అవకాశా లను కల్పిస్తుందని తెలిపారు. స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించిన మధును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో కళాశాల కార్యదర్శి చొప్ప గంగిరెడ్డి, చైర్మన్ రామచంద్ర రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ బి.నాగమణి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీఎస్‌లో ముగిసిన సీజీఆర్ టాలెంట్ మీట్

విశాలాంధ్ర - రాజంపేట: బోయనపల్లి లోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో సీజీఆర్ టాలెంట్ మీట్ -2024 రెండవ రోజు గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ బి ఈశ్వర్ రెడ్డి, డైరెక్టర్ ఆర్. అండ్.డీ జేఎన్ టీయు అనంతపురం వారు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత యుగం కంప్యూటర్ మాయా యుగమన్నారు. ఇటీవల కంప్యూటర్, మొబైల్ ఫోన్ లేనిదే ఏ పని కావడం లేదన్నారు. ప్రస్తుతం ఏఐ, డేటా స్ట్రక్చర్స్, డేటా మైనింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ అనే అంశాలపై విద్యార్థులు సుదీర్ఘమైన అవగాహనను పెంపొందించుకోవాలని విద్యార్థుల కు తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ మాట్లాడుతూ రెండోరోజు సీజీఆర్ టాలెంట్ మీట్ లో భాగంగా సిఎస్ఈ, ఏఐడీఎస్, ఏఐఎంఎల్, ఎంసీఏ, ఎంబీఏ వారికి పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రెజెంటేషన్, స్మార్ట్ పెయింటింగ్ కాంపిటేషన్లపై పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి టాలెంట్ మీట్ లను 16 సంవత్సరాల నుంచి జరుపుతున్నామని, ఇటువంటి టాలెంట్ మీట్ లో ప్రతి విద్యార్థి పాల్గొని వారి ప్రతిభను వెలికితీయాలను సూచించారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ మరియు సిఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ ఎం సుబ్బారావు మాట్లాడుతూ ఈ రెండురోజుల కార్యక్రమాలు ద్విగ్విజయంగా జరగడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐడీఎస్ విభాగాధిపతి డాక్టర్ పి పణీంద్ర కుమార్ రెడ్డి, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ టి హరికృష్ణ, ఎంసిఏ విభాగాధిపతి డాక్టర్ సి మదన మోహన్ రెడ్డి, ఎంబిఏ హెచ్ఓడీ డాక్టర్ పి సుబ్రమణ్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దోషులను శిక్షించే వరకు పోరాటం ఆగదు

ఎస్ఐ, ఎమ్మార్వోలపై హత్య కేసు నమోదు చేయాలి : సిపిఐ, బీసీ సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లాలోని పెండ్లిమర్రి మండలం యాదవ పురం గ్రామానికి చెందిన ఆదిముల శ్రీనివాసు యాదవ్ ను హత్య చేసిన వారిని హత్యకు కారకులైన వారందరిపై హత్య కేసు నమోదు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు ప్రతాప్ యాదవ్ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు త్రివిక్రమ్‌లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండ్లి మర్రి మండలం యాదవాపురం గ్రామానికి చెందిన ఆదిమూలం చిన్న సుబ్బరాయుడు చిన్న దాసరి పల్లె పొలంలో 2003 సంవత్సరంలో భూమి కొనుగోలు చేశారని అయితే వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు అన్నీ కూడా ఉన్నాయి. కొనుగోలు చేసిన భూమిలో మాకు కూడా 70 సెంట్లు ఉందని కొత్తపల్లి గ్రామానికి చెందిన జి. పుల్లారెడ్డి వారి అనుచరులు అనునిత్యం చిన్న సుబ్బరాయుడు వారి కుటుంబంతో గొడవ పడుతూ వచ్చేవారు భూ వివాదాన్ని పరిష్కారం చేయాలని అనేక మార్లు తహసిల్దారుకి జిల్లా కలెక్టర్‌కి విన్నవించడం జరిగింది. మండల తహసిల్దార్ ఉదయభాస్కర్ రాజు పెద్దలతో పెట్టుకోవద్దు వాళ్లు ఎమ్మెల్యే అనుచరులు అధికార పార్టీ నాయకులు వాళ్లతో పెట్టుకోవద్దు మీరే సర్దుకుపోండని పదేపదే చెప్తూ వచ్చారు. మాభూమి మాకు కావాలని సర్వే చేయించండి సర్వేలో ఎవరికి వస్తే వాళ్ళు తీసుకుంటారు అని చెప్తే అనేకమార్లు చిన్న సుబ్బరాయుడు సర్వేకు డబ్బులు కూడా చెల్లించడం జరిగింది. అయినా సర్వే కోసం వచ్చే ప్రతి సందర్భంలో జి పుల్లారెడ్డి మాకు సమయం కావాలని డాక్యుమెంట్లు మాకు ప్రస్తుతం మా దగ్గర లేవని చెప్తూ వచ్చారు. అంతటితో ఆగకుండా చిన్న సుబ్బరాయుడు వారి కుమారులు హత్యకు గురైన ఆదిమూలం శ్రీనివాసులు పై నిరంతరం గొడవ పడుతూ వచ్చేవారు ఒక సందర్భంలో పుల్లారెడ్డి అనుచరులు వేట కొడవళ్ళు గొడ్డళ్లు మారణయుధాలతో దాడికి ప్రయత్నం చేశారు. ఈ విషయం పెళ్లి మరి పోలీసు వారికి చెప్పగా అక్కడ ఉన్న సబ్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ రెడ్డి వాళ్లతో పెట్టుకోవద్దు వాళ్లు పెద్ద రెడ్లు అధికార పార్టీ నాయకులు ఎమ్మెల్యే అనుచరులు అని బాధితులను భయభ్రాంతులకు గురిచేశారు. గత నెల భూ వివాదం పరిష్కారం చేయాలని అదే విధంగా వారు పదే పదే మా పై దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారని జిల్లా కలెక్టర్‌కి విన్నవించు కోవడం జరిగింది. అయినా పోలీసు వారు ఎటువంటి చర్యలు చేసుకోకుండా భూ కబ్జాదారులకు అధికార పార్టీ నాయకులకు తొత్తుగా వ్యవహరించి తీరా నిండు ప్రాణాన్ని పోగొట్టుకోవాల్సిన పరిస్థితి. నిందితులను కఠినంగా శిక్షించాలని అదేవిధంగా ఈ హత్యకు పరోక్షంగా కారకులైన పెండ్లిమర్రి ఎస్ఐ సునీల్ కుమార్ రెడ్డి, అప్పటి తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజులను ఈ హత్య కేసులో నిందితులుగా చేర్చి ఎస్సైని పూర్తిగా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పెండ్లిమర్రి మండలంలో ఉదయ భాస్కర్ తహసిల్దారుగా ఉన్న సమయంలో ఎన్ని రిజిస్ట్రేషన్లు చేశారు ఎవరెవరు పేరుతో చేశారు అన్న వివరాలు అన్ని ప్రజలకు తెలపాలన్నారు. ఉదయ భాస్కర్ రాజు అధికార పార్టీ నాయకులతో చేతులు కలిపి వందల ఎకరాలు అధికార పార్టీ నాయకులకు కట్టబెట్టాడని అవినీతి అక్రమాలకు అడ్డాగా పెళ్లి మరి కార్యాలయం మారిందని వీటికి రక్షణగా పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ పనిచేస్తుందని పోలీసులపై తహసిల్దారు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో సామాన్యులకు రక్షణ లేకుండా పోయిందని బీసీలు ఎస్సీలు, మైనార్టీలు ఇతర అన్ని వర్గాల పైన అధికార పార్టీ నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని భూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఎవరైనా ఎదురు తిరిగితే వారి ప్రాణాలను సైతం తీస్తున్నారని దోపిడీ దౌర్జన్యాల ప్రభుత్వాలపై ప్రజలు తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య ప్రజలకు సామాన్య ప్రజల ఆస్తులకు భూములకు రక్షణ కరువైపోయిందని దోపిడీ దౌర్జన్యాలకు పాల్పడే వారికి ఓటు వేయవద్దని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి గంగా సురేష్, యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి విజయ కుమార్ యాదవ్, మల్లికార్జున యాదవ్, రెడ్డయ్య యాదవ్, హత్యకు గురైన శ్రీనివాసులు యాదవ్ తల్లిదండ్రులు రెడ్డమ్మ చిన్న సుబ్బరాయుడు తమ్ముడు వెంకటేష్ మరియు కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర- సిద్ధవటం : సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నీటి సమస్యను పరిష్కరిస్తామని వైకాపా యువ నేత భరత్‌రెడ్డి పేర్కొన్నారు. సిద్ధవటం మండలం మాధవరం మేజర్ గ్రామపంచాయతీ మహబూబ్ నగర్ వీధిలో వైయస్సార్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజంపేట నియోజకవర్గ యువనేత భరత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా సమస్యలపై అడిగి తెలుసుకుంటూ కరపత్రా లు పంపిణీ చేశారు. ఆ ప్రాంత మహిళలు నీటి సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వైయస్సార్ పార్టీ ప్రజా సమస్యలపై ఎప్పుడు ముందుంటుందని ప్రతి ఒక్కరూ రాజంపేట నియోజకవర్గ అసెంబ్లీ ఎలక్షన్లో వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి గెలుపు కోసం అందరూ సహకరించాలని తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో వైయస్సార్ పార్టీ పట్ల రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని ఈ ప్రాంత మహిళలు నీటి ఎద్దడి ఎక్కువ ఉందని చెప్పారని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తా అని ఆయన అన్నారు. వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు నీలకంఠ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో ఎక్కడ చూసినా కూడా వైయస్సార్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలు ఆకర్షితులై వైయస్సార్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని సింహం సింగిల్ గా వస్తుందని ఎన్ని పార్టీలు ఏకమైన రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మో హన్ రెడ్డి ప్రమాణ స్వీకారం తథ్యమని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ జానకి రామయ్య మాట్లాడుతూ మాధవరం గ్రామపంచాయతీలో ప్రజలు ప్రతి ఒక్కరూ వైయస్సార్ పార్టీని ఆదరించాలని ఇంటింటికి సంక్షేమ పథకాలు, చేయూత, చేనేత కార్మికులకు ఆసరా ఇలాంటి సంక్షేమ పథకాలు వైయస్సార్ పార్టీకే సాధ్యమని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆయన అన్నారు. నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి శివయ్యవైయస్సార్ పార్టీ యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాసులు రెడ్డి మైనారిటీ సోదరుడు నాయబ్ రసూల్ వైయస్సార్ పార్టీ మండల్ యూత్ సెక్రెటరీ శ్రీరామదాసు వెంకట్ వైయస్సార్ పార్టీ నేత నారాయణరెడ్డి తదితర వైఎస్ఆర్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

150 కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - కమలాపురం : నియోజకవర్గం కేంద్ర పరిధిలోని వి.యన్ పల్లి మండలం మొయిళ్ల చెరువు గ్రామంలో కాశీభట్ల సాయినాథ్ శర్మ అభిమానులు 150 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని విడిచి ఎంపీఅవినాష్ రెడ్డి ఎమ్మెల్యే పి రవి రెడ్డి సమక్షంలో వైసిపి పార్టీలో ఆ కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఆశీర్వదించాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రవి రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి వివేకా రెడ్డి హత్యకు సంబంధించి సాక్షాలను తుడిచేసింది ఎరగని రెడ్డి అని తెలిపారు. మరోపక్క షర్మిల తెలంగాణలో పార్టీని అమ్ముకున్న విషయం అందరికీ తెలుసు అన్నారు పలు విమర్శలు చేశారు. కాశి భట్ల సత్య సాయినాథ్ శర్మ మాట్లాడుతూ కరోనా విపత్తులో సమయంలో వైయస్ఆర్సీపీ సంక్షేమ పథకాల అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. నీకు మేలు తిరిగి ఉంటే వైసీపీ ఓటు వేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి అడవి చర్ల పల్లె కృష్ణారెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రానికి ధీటుగా రాజంపేటను అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర-రాజంపేట : తాను గెలిచి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే జిల్లా కేంద్రం రాయచోటికి ధీటుగా రాజంపేట ను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, మదనపల్లికు తరలి వెళ్లిన వైద్య కళాశాలను రాజంపేటకు తీసుకు వస్తానని తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం తెలియజేశారు. గురువారం రాజంపేట పట్టణంలోని ఏ.బి చంద్ర రెడ్డి గార్డెన్స్ నందు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇన్నార్ డ్యాం తెగిపోయి ఆ నీరు ఒకసారిగా అన్నమయ్య డ్యామ్ పై పడటంతో ప్రాజెక్టు తగ్గిపోయి పరివాహక ప్రాంతాలను తుడిచిపెట్టుకుపోయిందని, అధికార వైసీపీ పార్టీ వరద బాధితులకు నేటికీ సంపూర్ణ సహకారం అందించలేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మొట్ట మొదట పించా, అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. రాజంపేట మండలంలో అధిక శాతం వ్యవసాయదారిత కుటుంబాలు ఉండడం చేత సాగునీరు లేక గల్ఫ్ కు వలసలు పోతున్నారని, వలసలను అరికట్టేందుకు సాగు, తాగునీరు అందించి వ్యవసాయదా

రిత పరిశ్రమలు తీసుకొచ్చి వలసలు నియంత్రిస్తానని తెలియజేశారు. రాజంపేటలో వైద్య కళాశాలను ఏర్పాటు చేసి తీరుతానని హామీ ఇచ్చారు. బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని నియోజకవర్గంలో టీడీపీ విజయ ఢంక మోగించడమే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, రూరల్ మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలను తొలగించడంపై ఫిర్యాదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో మూడు వేరు వేరు ప్రాంతాలలో కట్టిన ఫ్లెక్సీలను తొలగించడం పై కడప రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని పీస్ (గ్రూప్స్) విద్యా సంస్థల అధినేత కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ గౌస్ పీర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వైయస్ షర్మిల కడప పర్యటనలో భాగంగా కడప అధికారుల పర్మిషన్ తీసుకొని డబ్బులు కట్టి మూడు ప్రాంతాలలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఫ్లెక్సీలు ఫ్రేమ్లు కొయ్యలతో సహా తీసుకెళ్లారని తెలిపారు ఫ్లెక్సీలు తీయడంపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. భారత దేశంలో పార్టీలలో పెద్ద పార్టీ అయినా కాంగ్రెస్ పై ఇలాంటి చర్యలు చేయడం బాధాకరమన్నారు. భారతదేశం లౌకిక దేశం అన్నారు. భారతదేశంలో ప్రజల పక్షాన మాట్లాడే ప్రతిపక్షాన్ని గొంతు నొక్కే విధంగా ప్రస్తుతం పరిపాలన జరుగుతుందని అన్నారు. ఫ్లెక్సీలు కట్టేందుకు రెండవ తేదీ నుండి ఆరో తేదీ వరకు పర్మిషన్ ఉన్నప్పటికీ తొలగించడం బాధాకరమన్నారు ఇటువంటి పని చేసింది సంబంధిత నగరపాలక సంస్థ సిబ్బంది అయి ఉండవచ్చునని అన్నారు ఫ్లెక్సీలో పూర్తిగా చలానాతో సహా ప్రింట్ చేసినప్పటికీ తొలగించేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ఆకతాయిల పని అనుకుంటే 3 చోట్ల వినాయక నగర్ సర్కిల్ శివలింగం బీడీ ఫ్యాక్టరీ అమీన్ ఫంక్షన్ హాల్ ఒకేసారి ఎలా తీస్తారని అన్నారు. ఇప్పటికైనా ప్రజల కోసం మాట్లాడే గొంతు ప్రతిపక్షాన్ని కాపాడుకోవాలని రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని పిలుపునిచ్చారు.

ఉమ్మడి అభ్యర్థి అరవ శ్రీధర్‌ను గెలిపించుకుందాం

ముక్కా రూపానందరెడ్డి పిలుపు

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : నియోజకవర్గంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి అరవ శ్రీధర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కానుకగా ఇద్దామని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రథసారథి డైనమిక్ లీడర్ ముక్కా రూపానందరెడ్డి పిలుపునిచ్చారు.గురువారం చిట్వేల్ రోడ్డులోని విజయ కన్వెన్షన్ సెంటర్ లో రూపానందరెడ్డి అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 మే నెలలో జరగబోయే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన ప్రధాన భాధ్యత మన అందరిపైన ఉందన్నారు.అరవ శ్రీధర్ గెలుపుతో నియోజకవర్గ అభివృద్ధి మలుపు తిరుగుతోందన్నారు.టిడిపి, జనసేన, బిజెపి పార్టీల సైనికులు బాగా కష్టపడి సమర్థవంతంగా పనిచేసి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని కోరారు.పార్టీల కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటానన్నారు.గెలుపే మన లక్ష్యం అన్నారు.అధిష్టాన వర్గానికి కట్టుబడి పని చేసి పూర్వవైభవం తీసుకువద్దామని పిలుపునిచ్చారు.నియోజవర్గం లోని అన్ని పోలింగ్ బూత్ లలో బలమైన ఏజెంట్లను నియమించి అక్రమాలకు తావులేకుండా అడ్డుకొందామని పేర్కొన్నారు.కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు.టిడిపి సీనియర్ నాయకులు పరిశీలకులు గోవర్ధన్ రెడ్డి, అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు మలిశెట్టి మురళిధర్ గౌడ్, కల్లా చలపతి,పొన్నాటి వాసుదేవరెడ్డి, జనసేనపార్టీ నాయకులు రాయలసీమ జోన్ కో కన్వీనర్ పగడాల వెంకటేష్, కట్టా గుండయ్యనాయుడు, ముక్కా సాయివికాస్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, మనోజ్ కుమార్ నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రాయలసీమ జోన్ కన్వీనర్ జోగినేని మణి, గద్దలరేవుపల్లి శ్రీధర్ రాజు, టిడిపి, జనసేన, బిజెపి, పార్టీల నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దాతృత్వానికి మారుపేరు 'సి.కె.సంపత్ కుమార్'

ఆచార్య టి.రామప్రసాదరెడ్డి, సంచాలకులు, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం

విశాలాంధ్ర-కడప వైవీయూ : సి.పి.బ్రౌన్ సాహితీ యజ్ఞం నిర్వహించిన ప్రదేశంలో బ్రౌన్ జ్ఞాపకార్థం భాషా పరిశోధన కేంద్రం ఉద్భవించడానికి ప్రధాన కారకులైన సి.కె.సంపత్ కుమార్ దాతృత్వానికి మారుపేరని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో మంగళవారం ఉదయం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం స్థలదాత, ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ సి.కె.సంపత్ కుమార్ 22వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి ముందుగా సి.కె.సంపత్ కుమార్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించా రు. అనంతరం ఆచార్య టి.రామప్రసాదరెడ్డి మాట్లాడు తూ 1976లో జిల్లా రచయితల సంఘం సభలకు వచ్చిన ప్రముఖ కవి ఆరుద్ర, ఆచార్య జి.ఎన్.రెడ్డి, బంగోరె అప్పటి కలెక్టర్ డా. పి.ఎల్.సంజీవరెడ్డిని కలిసి సి.పి.బ్రౌన్ సాహిత్య యజ్ఞం జరిపిన స్థలంలో సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయాన్ని నిర్మించమని కోరారన్నారు. కలెక్టర్ డా. పి.ఎల్. సంజీవరెడ్డి అందుకు పూనుకొని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డా. మల్లెమాల వేణుగోపాల రెడ్డిని, కార్యదర్శి డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రిని వెంటబెట్టుకొని వెళ్ళి స్థల యజమాని సి.ఆర్.కృష్ణస్వామిని కలిసి, శిథిలాలుగా ఉన్న బ్రౌన్ బంగ్లా 20 సెంట్ల స్థలాన్ని సి.పి.బ్రౌన్ జ్ఞాపకచిహ్నం గా నిర్మించే గ్రంథాలయానికి విరాళంగా ఇవ్వమని కోరారని, సి.ఆర్.కృష్ణస్వామి పెద్ద మనసుతో అంగీకరించడం విశేషమన్నారు. అలా మాట ఇచ్చిన కృష్ణస్వామి 1978లో స్వర్గస్థులు కాగా ఆయన కుమా రుడు సి.కె.సంపత్ కుమార్ తండ్రిమాటకు కట్టుబడి 1989 అక్టోబర్ 21న 20 సెంట్ల స్థలాన్ని బ్రౌన్ స్మారక గ్రంథాలయం కోసం రిజిస్టర్ కూడా చేయించారన్నారు. ఆ తర్వాత సంపత్ కుమార్ సి.పి. బ్రౌన్ మెమోరియల్ ట్రస్టుకు అధ్యక్షులుగా ఉండి గ్రంథాలయ నిర్మాణానికి, అభివృద్ధికి చాలా సహకరిం చారన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ ఆ రోజున సి.ఆర్.కృష్ణస్వామి, ఆయన కుమారుడు సి.కె.సంపత్ కుమార్ స్థలం ఇవ్వడం వల్లనే ఈ రోజున అనేక సభలు, సమావేశాలు, పుస్తక ప్రచురణ తదితర సాహిత్య వ్యాసంగాలతో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం వర్ధిల్లుతోందన్నారు. సి.కె.సంపత్ కుమార్ పుట్టుకలో ఒక ప్రత్యేకత ఉందని, సి.పి.బ్రౌన్ సాహిత్య యజ్ఞం జరిపిన బంగళాలోనే ఆయన పుట్టారన్నారు. ఆయన దానగుణాన్ని కొని యాడుతూ శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోయేలా కాంస్య విగ్రహాన్ని గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటు చేసి, ఆ సందర్భంగా సంపత్ కుమార్‌పై ప్రత్యేక సంచికను ఆవిష్కరించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పరిశోధన కేంద్రం జి.హరిభూషణ రావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, జి.రంగ, యు.రాజేష్ కుమార్, కె.విజయ కుమారి, పి.మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల మార్గదర్శకాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్చార్జీ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కామేశ్వరరావు హెచ్చరించారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గురువారం బాలపల్లి, శెట్టిగుంట, తదితర ప్రాంతాలలో, జాతీయ రహదారిపై వాహనాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా నగదు, మద్యం, బంగారు రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. ప్రతి వాహనదారుడు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వాహన తనిఖీ కార్యక్రమంలో ఏఆర్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ రవిశంకర్, ఆకేఫ్, రెడ్డెయ్య, పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన చల్లా రాజగోపాల్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి, ఎంపీ అభ్యర్థి దేవగుడి భూపేష్ రెడ్డి సమక్షంలో ప్రముఖ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ తెలుగు దేశం పార్టీలో చేరారు. గురువారం చల్లా రాజగోపాల్ స్వగృహ ఆవరణంలో పెద్దఎత్తున సభ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. చల్లా రాజగోపాల్ బంధువులు, స్నేహితులు వేలాది మంది సభ వేదిక వద్దకు చేరుకున్నా రు. ఈ సందర్భంగా మిత్రులు, శ్రేయోభిలాషులు చల్లా రాజగోపాల్, వరదరాజుల రెడ్డి, భూపేష్‌రెడ్డిని గజ మాలతో సత్కరించారు. చల్లా రాజగోపాల్‌ను కండువా వేసి వరదరాజుల రెడ్డి, భూపేష్‌రెడ్డిలు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ప్రముఖంగా బీసీ నాయ కునిగా గుర్తుకువచ్చేది చల్లా రాజగోపాల్ అన్నారు. చల్లా రాజగోపాల్ తండ్రి, వారి కుటుంబసభ్యులు చాలా కాలం నుంచే పరిచయాలు అన్నారు. ప్రతి వారం పేదలకు అన్నదానము చేయడమే కాకుండా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ ఎంతో మందికి పేదలకు సామూహిక వివాహాలు జరిపించి ఎంతో మంచి పేరును, పట్టును సాధించుకున్న చల్లా రాజగోపాల్ తెలుగుదేశం పార్టీలో చేరడం తేదేపాకు మరింత బలం చేకూరుతుందన్నారు. ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ఇంత కాలం కడప ఎంపీగా ఒకే కుటుంబం అధికారంలో ఉండటంతో జిల్లా అభివృద్ధిని మరచిపోయి కేవలం వారు వారు కుటుంబ సభ్యులే అభివృద్ధి చెందారన్నారు. జమ్మల మడుగు ఇంచార్జ్‌గా ఉన్న తనకు ఎంపీ బరిలో నిలబడ్డాన ని, తనకు ఎంపీగా గెలిపించడమే కాకుండా పార్లమెంట్ బరిలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులను విజయాన్ని చూస్తారన్నారు ప్రొద్దుటూరు పెద్దాయన వరదరాజుల రెడ్డికి ఘన విజయాన్ని చేకూర్చారన్నారు. చల్లా రాజగోపాల్ మాటాల్లడుతూ ప్రొద్దుటూరు పెద్దాయన అంటేనే వరదరాజుల రెడ్డి గుర్తుకు వస్తారని, నీతి నిజాయితీ, నిబద్ధతకు మంచిపేరు మన పెద్దాయన వరదరాజుల రెడ్డి అన్నారు. బిజెపి నాయకులు గొర్రె శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ప్రస్తుతం శ్యాండ్, ల్యాండ్ మాఫియా, భూ కబ్జాలకు నిలయం అయిందన్నారు. సొంత స్థలాలు సైతం కబ్జా చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. వరదరాజుల రెడ్డి గెలుపుతో వాటిన్నింటిని పులిస్టాప్ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, నంద్యాల కొండారెడ్డి, వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, సీపీఐ రామయ్య, మాదాసు మురళీ, కౌన్సిలర్లు మహ మ్మద్ గౌస్, మురళీధర్ రెడ్డి, వెల్లాల భాస్కర్, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున చల్లా రాజగోపాల్ అభిమానులు, స్నేహితులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యునిగా ప్రమాణం చేసిన మేడా రఘునాథరెడ్డి

విశాలాంధ్ర-సిద్దవటం : నూతనంగా ఎన్నికై నటువంటి రాజ్యసభ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఢిల్లీలో అట్టహాసంగా జరిగింది. భారత ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ దినకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి రాజంపేటకు చెందిన మేడ రఘునాథ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనం తరం భారత ఉపరాష్ట్రపతి ఆయనకు అభినంద నలు తెలిపారు.మేడా రఘు నాథరెడ్డితో పాటు వై వి సుబ్బారెడ్డి మరియు ఇతర ఎన్నికైన రాజ్యసభ ఎంపీలు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు.

బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-కడప వైవీయూ : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని యోగి వేమన విశ్వవిద్యాలయం పీజీ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ ఎస్ రఘునాథ్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని యోగివేమన విశ్వవిద్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన జన్మించినజగ్జీవన్ రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ పేద, దళిత కుటుంబంలో పుట్టి, దళితుల హక్కుల సాధనలో అవిరామ కృషిచేసిన సంఘ సంస్కర్త, తన పాలనా దక్షతతో ఉప ప్రధాని గా, రక్షణ ఇతర శాఖల మంత్రిగా దేశానికి సేవలు అందిస్తూ ఎన్నో ప్రయోజనాత్మక కార్యక్రమాలు చేపట్టిన మహనీయుడు, ఆయన నడిచిన బాట ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కామర్స్ లా అండ్ మేనేజ్మెంట్ డీన్ ఆచార్య వై సుబ్బరాయుడు, డాక్టర్ వెంకట్రామ్, పాల్గొన్నారు.

.. ఓటు చాలా విలువైనది

(మొదటి పేజీ తరువాయి) కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలన్నారు. ఎవరైనా రెచ్చగొట్టేవిధంగా వాక్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం వంటివి చేయరాదన్నారు. అన్నమయ్య జిల్లాలోని పోలీస్ రెవెన్యూ ఇతర శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ ఎన్నికల ను విజయవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తాసిల్దారులు, ఎంపీడీవోలు, సచివా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతాం :చంద్రమౌళి

విశాలాంధ్ర-మదనపల్లి : ఎన్నికల్లో ఉనికిని కాపాడుకుంటూ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని బిజెపి సీనియర్ నాయకులు రాజంపేట పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ చంద్రమౌళి అన్నారు.. గురువారం మదనపల్లి పట్టణంలోని సొసైటీ కాలనీ నందుగల బిజెపి పార్లమెంట్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ చంద్రమౌళి మాట్లాడుతూ ఆల్ ఇండియా సెక్రెటరీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏపీ ఇంచార్జ్ అరుణ్ సింగ్ మదనపల్లి విచ్చేస్తున్నారని ఆయనకు బిజెపి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.. పుంగనూరు రోడ్ బైపాస్ లో ఉన్న రామ తులసమ్మ కళ్యాణమండపం నందు బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి విస్తృత సమావేశం లో పాల్గొంటారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఉనికిని కాపాడు కుంటూ విజయమే లక్ష్యంగా పని చేయడంపై చర్చలు చేపట్టడం జరుగుతుందన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రాంతీయ పార్టీ కార్యాలయాలలో జెండాను ఎగరవేయడం జరుగుతుందన్నారు. అనంతరం రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మాజీ సీఎం రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మధ్యాహ్నం ఒంటిగం టకు ముఖ్యమైన కార్యకర్తలతో సమావేశమై దశ దిశ నిర్దే శిస్తారు.55 మందితో కలిసి కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆకుల కృష్ణమూర్తి, పిల్ల స్వామి నాయక్, సిటిఎం రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యుడు జెకె వర్మ, పూల నాగరాజు తదితరులు హాజరయ్యారు.

పాలెంకొండ వద్ద చిరుతపులి సంచారం

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లి రూరల్ మండలం, పాలెంకొండ సమీపంలోని జాతీయ రహదారి వద్ద గురువారం మధ్యాహ్నం చిరుత పులి సంచారం భయభ్రాంతులకు గురి చేసింది. జాతీయ రహదారి పనులు కోసం గుట్టలోని రాళ్లను తొలగించి పాలెంకొండ వద్ద చెరువు మొరవ వద్ద వేశారు. ఈ రాళ్ల సందులో చిరుత పులి సేద తీరుతుంది. ఈ మార్గంలో వెళ్లే వాహనదారులకి చిరుత పులి కనిపించింది. వెంటనే వాహనంలో ఉన్న వారు చిరుత పులి ఫోటోలు, వీడియోలు తీసి వాట్సాప్, ఫేస్బుక్ లో ప్రజలను పంపి అప్రమత్తం చేశారు. స్థానిక అటవీ శాఖ అధికారులు కూడా చిరుత పులి ఉన్నట్లు సమాచారాన్ని చేర వేశారు.సిటిఎం, పాలెంకొండ, కొత్తవారిపల్లి, పోతబోలు, కురవ పల్లి ప్రాంతాల్లో ఉంటున్న రైతులు, ప్రజలు, ప్రయాణికులను అటవీ శాఖ అధికారులు అప్రమత్తం చేశారు.

డేటా సైన్ తోనే ఉద్యోగ అవకాశాలు : యువరాజ్

విశాలాంధ్ర -మదనపల్లె : ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగము వారు జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియంను ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విక్రమ్ వాసుదేవ్ పూజారి, బ్రాన్ గ్రూప్, ఎర్లీ కెరీర్స్ – యూనివర్సిటీ రిక్రూట్మెంట్ లీడ్, బెంగళూరు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డేటాకు సంబం ధించిన రంగాలకు ఈ మధ్య డిమాండ్ పెరుగుతోంది అని, లాజిస్టిక్స్, బిజినెస్ ఇంటె లిజెన్స్, మెషీన్ లెర్నింగ్, డేటా ఆర్కి టెక్చర్, డేటా సైన్స్ వంటి రంగాల్లో ఉద్యోగాలు కూడా పెరుగు తున్నాయన్నారు. డేటా సైన్స్ ఉద్యోగాలకు గత కొన్ని సంవత్స రాలుగా డిమాండ్ విపరీతంగా పెరుగుతోందన్నారు. ఫ్రెషర్స్ డేటా సైన్స్ రంగంలోకి వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు అని, విద్యా ర్థులు ముందు నుంచే ఇందులో ఉన్న నూతన అంశాలను తెలుసుకొని ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ, డీన్ కంప్యూటర్ సైన్స్ గౌతమ్ చక్రబర్తి తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీలకు సముచిత స్థానం ప్రాధాన్యం టిడిపితోనే సాధ్యం :నల్లారి కిశోర్

విశాలాంధ్ర-పీలేరు :ముస్లిమ్స్ మైనార్టీలకు సముచిత స్థానం పెద్దపీట, ప్రత్యేక కార్పొరేషన్ ఫండ్ ప్రాధాన్యత ఒక్క టిడిపి తోనే సాధ్యమని ముస్లిం మైనార్టీ ఆత్మీయ సదస్సులో పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన తిరుపతి రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముస్లిం మైనార్టీల సదస్సులో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, ఇంతియాజ్ అహ్మదులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లారి కిషోర్ మాట్లాడుతూ 2014వ సంవత్సరంలో టిడిపి జనసేన బిజెపి కూటమిగా ఏర్పడి ఎన్నికలలో పోటీ చేశాయని గుర్తు చేశారు. అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క ముస్లిమ్స్ మైనార్టీలకు ఎటువంటి సమస్యలు లేకుండా చేయడంతో పాటు రంజాన్ తోఫా,విదేశీ విద్య, ప్రత్యేక కార్పొరేషన్ ఫండ్ రాజకీయాలలో కార్పొరేటర్లు సర్పంచులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు ఇలా అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడునని ముస్లిం సోదరులకు నల్లారి కిషోర్ వెల్లడించారు. 2019లో ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ముస్లింలకు ఎటువంటి పథకాలు గాని వారికి సముచిత స్థానాలు గాని కల్పించకపోవడం శోచనీయమని ఈ విషయాన్ని ప్రతి ముస్లిం సోదరులు గుర్తు పెట్టుకోవాలని ఆయన పేర్కొన్నారు. 2024లో జరగనున్న సాధారణ ఎన్నికలలో ప్రతి ముస్లిం సోదరులు కూటమి అభ్యర్థులను గెలిపించాలని మళ్లీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయాలని ఏ సమస్య వచ్చినా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు తెలిపిన వెంటనే ఆ సమస్యను సునాయాసంగా పరిష్కరించి ముస్లింలకు నల్లారి కుటుంబం అండగా ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో అప్పట్లో నారా చంద్రబాబు నాయుడు తమకు రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించారని కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నా కూడా ముస్లింలకు చంద్రబాబు నాయుడు సముచిత స్థానంతో పాటు భరోసా పెద్దపీట కల్పించారని అన్నారు ప్రతి ముస్లిం సోదరులు సంక్షేమంతో పాటు అభివృద్ధి ముస్లింలకు న్యాయం జరగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని అలాగే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేయాలని ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన ముస్లిం సోదరులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంజెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జెనిత్ 2X24 ..హీరోయిన్ హెబ్బా పటేల్

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక పీలేరు ఎంజెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా జెనిత్ 2x24 (నేషనల్ స్టూడెంట్స్ టెక్నికల్ సింపోసియం) నిర్వహించడం జరిగిందని కళాశాల చైర్మన్ ఎం పి అవినాష్ కుమార్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ యన్ సుధాకర్ రెడ్డి లు తెలిపారు.ఈ నేపథ్యంలో విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వారి నృత్య ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమానికి హీరోయిన్ హెబ్బా పటేల్, పతంగ్ మూవీ టీం (ప్రణవ్ కౌశిక్, ప్రీతి పగడాల, వంశీ పూజిత్, డైరెక్టర్ ప్రణీత్ పత్తిపాటి, క్రియేటివ్ ప్రొడ్యూసర్ నాని బండిరెడ్డి), కామెడియన్, యాంకర్ రవి కిషోర్వాళ్ళ కామెడీ మరియు వాళ్ళ టాలెంట్ తో విద్యార్థిని, విద్యార్థులు లను ఎంతో ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎం పి అవినాష్ కుమార్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ యన్ సుధాకర్ రెడ్డి వివిధ విభాగాధిపతులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు చొరవతోనే పెన్షన్ల పంపిణీ- టిడిపి నేత రామ్మూర్తి



విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు తమ నేత నారా చంద్రబాబు నాయుడు చొరవతోనే రాష్ట్రంలోని అవ్వ తాతలకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు అందజేయడం జరిగిందని టిడిపి క్రియాశీలక సభ్యులు టిడిపి నేత బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సాధారణ ఎన్నికలు వచ్చిన వెంటనే ఏ ఒక్కరికి పార్టీలకు అతీతంగా పెన్షన్లు నిలపకుండా కేవలం పంచాయితీలలో ముగ్గురే ముగ్గురు సిబ్బందిచే రెండు రోజుల్లో పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత చంద్రబాబు నాయుడికి దక్కిందని ఈ సందర్భంగా అన్నారు ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ఓట్లు అక్రమంగా దండుకోవాలన్న నేపథ్యంలో పెన్షన్లు నిలుపుదల చేశారని టిడిపినే పెన్షన్లు నిలుపుదల చేసిందని ఆరోపణలు చేయడం వైసిపికి తగదని పురం రామ్మూర్తి పేర్కొన్నారు. ప్రస్తుతం సచివాలయసిబ్బంది కూడా వృద్ధాప్య పెన్షన్లకు సహకరించకపోవడంతో కేంద్ర రాష్ట్ర ఎన్నికల అధికారులకు ప్రత్యేకంగా లేఖలు రాసి పెన్షన్లు అందజేయడం జరిగిందని అన్నారు. అనవసరంగా వైసిపి శవ రాజకీయాలు చేస్తూ పెన్షన్లు ఇవ్వకుండా టిడిపి అడ్డుకుంటుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఈ విషయాన్ని పెన్షన్లు తీసుకునేవారు గ్రహిస్తున్నారని ఈ నేపథ్యంలో జోగి రమేష్ కు కూడా శవ రాజకీయాలు చేయాలన్ననేపథ్యంలో శవాన్ని తీసుకొని చంద్రబాబు నాయుడు ఇంటికి వెళ్దాం అనిన జోగి రమేష్ కు మృతురాలి బంధువులు,తిప్పి కొట్టడం జరిగిందని, దీంతో చంద్రబాబు నాయుడుకు ఇంతకన్నా గెలుపు ఏముందని ఆయన వ్యాఖ్యానించారు.టిడిపి అధికారంలోకి రాగానే జూలై నుంచి అవ్వ తాతలకు 4000 రూపాయలు పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తపరుస్తూ పేర్కొన్నారు.

షాజహాన్ బాషా ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక

విశాలాంధ్ర -మదనపల్లి :పట్టణంలో చేనేత కాలనీ వాసులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనీ,కొంత మంది చేనేత కుటుంబాలకు టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ భాషా, తెలుగు రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఈసారి మదనపల్లిలో టీడీపీ జెండా ఎగరవేయాలని, సైకో పాలనను అంతమొందించి షాజహాన్ భాషా ఎమ్మెల్యే గా,నారా చంద్రబాబు నాయుడు సియం గా చేసు కుంటేనే చేనేతలకు అభివృద్ధి జరుగుతుందని రాష్ట్రాన్ని రావణ కాష్ట నుండి రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న మరో మరో సీఎం చంద్రబాబు కావాలని ఎల్లవేళలా మీ సమస్యలను పరిష్కరిస్తామని సాధారణ భాష హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నీలకంఠ ,సిద్దప్ప టీడీపీ చేనేత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న చింతల సాయి కృష్ణారెడ్డి

విశాలాంధ్ర -గుర్రంకొండ : పీలేరు శాసన సభ్యులు చింతల రామ చంద్రారెడ్డి తనయుడు చింతల సాయి కృష్ణారెడ్డి గురువారం గుర్రంకొండ మండలం సంగాసముద్రం గ్రామంలో గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని మరో మారు ఆశీర్వదించాలని. సంక్షేమ పథకాల రారాజు రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక దేశంలోనే మొట్ట మొదటి ముఖ్యమంత్రిని తెలిపారు. బడుగు బలహీన మైనార్టీ వర్గాలకు కులం మతం జాతి తేడా లేకుండా అందరికీ సమానంగా పరిపాలించిన సీఎం జగన్ను తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర సాంబశివరెడ్డి చిన్న రెడ్డప్ప రెడ్డి, పతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీవిజయ గణపతి ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎంపిక

విశాలాంధ్ర-పీలేరు:ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరు పట్టణమునందు శ్రీవిజయ గణపతి ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ పీలేరు పట్టణము నందు ట్రాక్టర్స్ ఓనర్స్ అందరూ కలిసి అసోసియేషన్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కానుకుర్తి హరిబాబు నాయుడు,అధ్యక్షులుగా బాబు రెడ్డి ఎస్ ఎల్ ఆర్,ఉపాధ్యక్షులు : తాటిపర్తి రామకృష్ణ, పెనబడి హరిప్రసాద్, రమణారెడ్డి.కార్యదర్శి చిన్ని కృష్ణ,ఉప కార్యదర్శి నాదర్ల శ్రీనివాసులు, ఇతిస్, పులన భాషకోశాధికారి బాలరాజు,కార్యనిర్వాహక సభ్యులు నారాయణరెడ్డి, జై చంద్ర, ఎల్లయ్య, రమేష్ నాయుడు, విజయ్ కుమార్ నాయుడు, చంద్రారెడ్డి, రవి, ఖాదర్ బాషా వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

కడప నగరంలో ఫుడ్ నేషన్ సంస్థకు విశేష గుర్తింపు

ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష, ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో ఫుడ్ నేషన్ సంస్థకు మంచి గుర్తింపు ఉందని హోటల్ రంగంలో ఎంతో అనుభవం ఉన్న ఈ సంస్థకు ప్రజల్లో ఇప్పటికే హోటల్ ఫుడ్ నేషన్ సంస్థ తన నూతన రెస్టారెంట్‌ను కడప నగర నడిబొడ్డున ప్రారంభించడాన్ని స్వాగతిస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజద్‌బాష, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు తెలిపారు. కడప నగరం రాజా రెడ్డివీధిలో అఫ్జల్‌ఖాన్ గ్రూప్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ నేషన్ టిఫెన్స్ రెస్టారెంట్‌ను వారు ప్రారంభించి వారు మాట్లాడారు. కడప నగరంలో ఫుడ్ నేషన్ సంస్థకు విశేష గుర్తింపు ఉందన్నారు. నాణ్యమైన ఆహార పదార్థాలను స్థానికులకు అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యంగా రాజారెడ్డివీధిలో ఈ రెస్టారెంట్ ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ రెస్టారెంట్‌ను సందర్శించి ఆహార పదార్థాల ప్రత్యేకతలను తెలుసుకోవాలన్నారు. అలాగే రెస్టారెంట్ నిర్వాహకులకు తనవంతుగా తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా అతిథులు అఫ్జల్‌ఖాన్‌తో పాటు రెస్టారెంట్ అధినేతలకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ సురేష్‌బాబు, ఆర్టీసీచైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, డిప్యూటీ నిత్యానందరెడ్డి, నగరానికి చెందిన వ్యాపార వర్గాలు శేఖర్‌రెడ్డి కె.చిన్నపరెడ్డి, అఫ్జల్‌ఖాన్ తనయుడు రషీద్, హైదర్, ఫవాజ్‌తోపాటు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

నిజం గెలవాలి కార్యక్రమంలో పాల్గొన్న నారా భువనేశ్వరీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మండలములోని పెద్దశెట్టి పల్లె గ్రామంలో నిజం గెలవాలి కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొని కూరపాటి రాధా కుటుంబాన్ని పరామర్శించి 3 లక్షల బ్యాంకు డిపాజిట్ పత్రాన్ని అందజేశారు. పెద్ద శెట్టిపల్లె ఒకటవ వార్డు మెంబర్ అయిన కూరపాటి రాధా చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేసిన సమయంలో గుండెపోటుతో మృతి చెందారనే విషయం తెలుసుకున్న నారా భువనేశ్వరి కూరపాటి రాధా ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అండగా ఎల్లప్పుడూ ఉంటున్నారని, కార్యకర్తలను ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ విస్మరించదని నారా భువనేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా మూడు లక్షల రూపాయలు కూరపాటి రాధా కుటుంబ సభ్యుల పేరు మీద బ్యాంకులో డిపాజిట్ చేసి ఆ పత్రాలను రాధా కుటుంబ సభ్యులకు భువనేశ్వరి అందజేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన కొనసాగుతుందని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పై వైఎస్‌పీ నేతల దౌర్జన్యం, హత్య రాజకీయాలు ఎక్కువ అయ్యాయి అంటూ నారా భువనేశ్వరి విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి, టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి రూరల్ మండల అధ్యక్షులు బోడెల బాబుల్ రెడ్డి స్థానిక నాయకులు బండి విజయభాస్కర్ రెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బద్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి నిర్ణయంపై పునఃపరిశీలించాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బద్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి నిర్ణయంపై పునః పరిశీలించాలని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కమలమ్మ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తాను 2009లో కాంగ్రెస్ పార్టీలో చేరి బద్వేల్ శాసనసభకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలవడం జరిగిందన్నారు. అప్పటినుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ లోనే ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేశామన్నారు. ఇంతకాలంగా కాంగ్రెస్ పార్టీ నమ్ముకున్న తాను, తన అనుచరులు ఉంటే నేడు 2024లో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకు వస్తుందని భావించానని కానీ కొన్ని నెలల క్రితం పార్టీలో చేరిన వారికి టిక్కెట్ కేటాయించడం చాలా బాధాకరంగా ఉందన్నారు. కనీసం ఒక్క మాట కూడా కాంగ్రెస్ పెద్దలు తనతో సంప్రదించ చలేదన్నారు. 2014లో రాష్ట్రంలో జరిగిన సంఘటనలతో కాంగ్రెస్ పార్టీ బలహీనపడింది అయిన ప్పటికీ కూడా పార్టీలోనే ఉంటూ పార్టీని కాపాడుకుంటూ వచ్చామన్నారు. 2019లో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి కాంగ్రెస్‌కు గుర్తింపు తెచ్చామన్నారు. ఎన్నో కష్టనష్టాలను తట్టుకొని పార్టీని నమ్ముకుని ఉన్న తనను కాదని కొత్తగా వచ్చిన వారికి టిక్కెట్ కేటాయించడం ఎంతో బాధాకరంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎక్కడ కూడా ఒక సెంటు భూమి కూడా సంపాదించుకోలేదన్నారు. పార్టీ కోసమే తమ ఆస్తులు అమ్మి పార్టీ కోసం పనిచేశామన్నారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బస్సు యాత్ర విషయం కూడా తనకు మాట మాత్రం కూడా చెప్పిన వారు లేరని ఆవేదన వ్యక్తపరిచారు. ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నా మన్నారు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీ కోసం నేటి వరకు పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికైనా అధిష్టానం తమను గుర్తించి అసెంబ్లీ టికెట్ గురించి పునర్ పరిశీలించాలని ఆమె కోరారు. పిసిసి ఉపాధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ బద్వేల్ కాంగ్రెస్ అంటే కమలమ్మ కమలమ్మ అంటే కాంగ్రెస్ అనే విధంగా గత 16 సంవత్సరాల నుండి ఉందని తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కోసం ఎనలేని సేవలు అందించామన్నారు. ఎవరు లేనప్పుడు కూడా పార్టీనే అంటిపెట్టుకొని కొనసాగా మన్నారు. తమ పిల్లల భవిష్యత్తు కూడా చూడకుండా పార్టీ కోసం పని చేస్తామన్నారు. నేడు కాంగ్రెస్ టికెట్ కొత్తగా వచ్చిన వారికి కేటాయించడంలో తాము తమ కుటుంబం కార్యకర్తలు ఎంతగానో బాధ గురయ్యామన్నారు. బద్వేల్ కాంగ్రెస్ టికెట్ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం పునర్ పరిశీలించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కాశినాయన, పోరుమా మిళ్ల,బి కోడూరు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

...నేటినుండి షర్మిలా పర్యటన

(మొదటి పేజీ తరువాయి) సావిశెట్టిపల్లి, ఆకుల నారాయణపల్లి, వరికుంట, బాలయ్యపల్లి, మీదు గా మధ్యాహ్నం 12.30గంటలకు నర్సాపురం చేరుకుంటారు. అక్కడి నుంచి గటువారిపల్లి, గంగనపల్లి, మద్దెల గ్రామాల మీదుగా కలసపాడు చేరుకుంటారు. అక్కడ మధ్యాహ్నం 3గంటలకు సెయింట్‌పాల్ చర్చిని సందర్శిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి మహానందిపల్లి, మామిళ్లపల్లి, లింగారెడ్డిపల్లి, శంకవరం క్రాస్, మార్సపురం మీదుగా సాయంత్రం 5.30 గంటలకు పోరుమామిళ్ల చేరుకుంటారు. అక్కడి నుంచి బి కోడూరు మండలం పాయలకుంట మీదుగా రాత్రి 7.45గంటలకు బద్వేల్ చేరుకుం టారు, కార్యక్రమంలో షర్మిలారెడ్డితో పాటు డాక్టర్ ఎన్ తులసిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుండ్ల కుంట శ్రీరాములు, బద్వేల్ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి విజయజ్యోతి, కమ్యూనిస్టుపార్టీ, ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు పాల్గొంటారు. తులసిరెడ్డి మాట్లాడుతూ దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ విజయం సాధించాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఈ పర్యటనను కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్టు, ఆప్ నాయకులు విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

...అవగాహన కల్పించి డా॥ ఎంవిఆర్

(మొదటి పేజీ తరువాయి)మరియు గండికోట ప్రాజెక్టు మైలవరం ద్వారా పెన్నానదికి నీటిని సరఫరా చేసేవారన్నారు. సర్వరాయ సాగర్ నుండి నీటిని తీసుకువచ్చామని గుర్తుచేశారు. డాక్టర్ ఎంవీ రమణారెడ్డి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారన్నారు. 2019ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంవీఆర్ ఆరోగ్యం బాగా లేకున్న రాజుపాళెం మండలం గోపల్లె గ్రామంలో ప్రచారంలో ఉన్న తనను, రాచమల్లును ఆశీర్వదించడమే కాకుండా, ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. జగనన్నా ప్రభుత్వానికి డాక్టర్ ఎంవీఆర్ అనుచరులు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఎంవీ రమణారెడ్డి గారు రచించిన రచనల ద్వారా సామాజిక స్పృహ, చైతన్యాన్ని నింపేవారని అన్నారు. 2014, 2019 ఎన్నికలలో ప్రొద్దుటూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటే అందుకు కారణం ఎంవీఆర్ అన్నారు. 2019లో 50వేల ఓట్ల మెజార్టీ వచ్చిందంటే అందుకు ఎంవీఆర్ కారణం అని, రాజకీయ బద్ధంగా కృతజ్ఞతబద్ధుడనై ఉన్నానన్నారు. ఎంవీఆర్ కుటుంబసభ్యులకు అత్యున్నత స్థానాన్ని కల్పించడం మా బాధ్యత అన్నారు. ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ ఎంవీఆర్ అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో హర్షనీయం అన్నారు. మల్లెల గౌతంరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఎంవీఆర్ అభిమానులు, శ్రేయోభిలాషులకు ఏ కష్టం వచ్చినా మా ఇంటి తలుపులు తెరుచుకొని ఉంటాయని, వారిని ఆదుకునేందుకు ముందుంటామని అన్నారు. మల్లెల ఉమా పాల్గొనగా ఈ కార్యక్రమం లో పెద్దఎత్తున ఎంవీఆర్ అభిమానులు, పాల్గొన్నారు.

ఐపీసీ పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలోని ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే లక్ష్యంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పనిచేస్తుందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పద్మాకర్ బజాక్ స్పష్టం చేశారు. గురువారం కడప నగరంలోని దక్షణాది రాష్ట్రాల ప్రధాన కార్యాలయాన్ని స్టార్ క్యాంపెయినర్ శివపావనితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి వైకాపా చేసింది శూన్యమన్నారు. అన్ని చేశామని గొప్పలు చెప్పుకుంటున్నవారు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో ఏం చేశారో చెప్పాలన్నారు. కనీసం గుండె జబ్బులకు చికిత్స అందించే వైద్యులను నియమించలేక పోయారన్నారు. తాగునీరు గానీ, రైతులకు మేలు చేసే కార్యక్రమాలే లేవన్నారు. ఐదేళ్ల కాలంలో ఎంతమంది ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారో ముఖ్యమంత్రి చెప్పగలరా అని ప్రశ్నించారు. కేవలం తుగ్లక్ పరిపాలనను మాత్రమే అందించారని విమర్శించారు. ప్రజల గుండె చప్పుళ్లలో నుంచి పుట్టిన ఇండియన్ ప్రజా కాంగ్రెస్‌పార్టీ వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తుందన్నారు. కడప ఎంపీ, పులివెందుల, కుప్పం అసెంబ్లీ స్థానాల్లో పద్మాకర్ బరిలో నిలుస్తున్నట్లు తెలిపారు.

.. మాఫియాగా మార్చారు

(మొదటి పేజీ తరువాయి) కార్యకర్తలను వేధించడం, చంపడం పనిగా ఐదేళ్ల పాలన కొనసాగిందని, సొంత బాబాయ్‌ని హత్య చేశారంటే, మనం వాళ్లకు ఒక లెక్క అన్నారు. పెన్షన్ చంద్రబాబు ఆపమం టారా, పెన్షన్ తెచ్చిందే తెలుగుదేశం పార్టీ అని ఆమె గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం బుద్ధి జ్ఞానం లేకుండా వృద్ధులను ఎండలో నిలబెట్టి పెన్షన్ కోసం ప్రాణాలు తీస్తున్నా రని అన్నారు. ముందుగా విమానాశ్రయానికి చేరుకున్న భువనేశ్వరికి టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి, గోవర్ధన్, హరిప్రసాద్, తొగట, మడక చక్రధర్ ,శివకొండారెడ్డి, మాజీ జిపి గుర్ర ప్ప, సునీత ఆమెకు ఘన స్వాగతం పలికారు.

నాణ్యమైన ఉత్పత్తుల కోసం వేగ పని చేస్తుంది : ఎంపీ అవినాష్

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : నాణ్యమైన ఉత్పత్తుల కోసం వేగ రైతు ప్రొడ్యూసర్ సంస్థ పని చేస్తుందని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక రిజిస్టర్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేగ రైతు ఉత్పత్తిదారుల కంపెనీని కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వినూత్నమైన వ్యవసాయ పరిజ్ఞానం కోసం, నాణ్యమైన అధిక వ్యవసాయ ఉత్పత్తుల కోసం వేగా కంపెనీ పని చేస్తుందని చెప్పారు. చెప్పారు. రైతుల చేత, రైతుల కొరకు ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వేగ కంపెనీ అన్నారు. త్వరలోనే 50 ఏకరాల్లో ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపి స్పష్టం చేశారు. చాల మంది రైతు ప్రొడ్యూసర్ సంస్థలు పెట్టుతున్నారే కాని సమైక్య స్ఫూర్తి లేక పోవడంతో విఫలం అవుతున్నట్లు చెప్పారు. కొత్త ఆలోచనతో వేగ రైతు ప్రొడ్యూసర్ సంస్థను రాజశేఖర్ రెడ్డి తీసుకొని రావడం జరిగిందని చెప్పారు. ఒకటితో మొదలై లక్షలతో రైతులు వేగ కంపెనీలో పేర్లు నమోదు చేసుకొని రైతులు పండించే పంటలకు విత్తనాలు, ఎరువులు ఇచ్చి అవుట్ పుట్ వరకు కంపెనీ ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. రైతులు సాగు చేసే పంటలకు విత్తనాలు, ఎరువులు ఇవ్వడంతో పాటు పంటలకు ఎంత శాతంలో నీరు కట్టాలి అనే వాటిపై కూడ అవగాహన కల్పిస్తారని తెలిపారు. దిగుబడి వచ్చిన తర్వాత పంటను వారే గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేస్తారని చెప్పారు. రైతులకు చక్కగా ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. వేంపల్లెలో వేగ రైతు ఉత్పత్తిదారుల కంపెనీని ఏర్పాటు చేయడం సంతోషకరమని చెప్పారు. వేంపల్లెలో విజయవంతం అయ్యితే జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో అన్ని పంటలకు ఇలాంటి ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. రైతులు ప్రయోజనకరంగా ఉండే విధంగా వేగ కంపెనీ ముందుకు రావాలని కోరారు. అనంతరం వేగ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లో సరైన ధరకు విక్రయించడానికి ధరలు పూర్తిగా పడిపోయినప్పుడు ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా ఉత్పత్తులను తయారుచేసి గిట్టుబాటు ధర పొందడం కోసం వేగ కంపెనీలో సభ్యత్వం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ శాసనమండలి చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి రవికుమార్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచనేని శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

ఆశాలకు వేతనాలు ఇవ్వాలి

విశాలాంధ్ర- కడప రూరల్ : రాష్ట్ర ప్రభు త్వం ఆశా కార్యకర్తలకు ఇవ్వవలసిన మార్చి నెల వేతనాలపై ఇంత నిర్లక్ష్యమా తక్షణం వేతనాలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ జిల్లా నాయకులుపి. చంద్ర శేఖర్, ఏపీ ఆశా వర్కర్స్ యూని యన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి శాంతమ్మ కోశాధికారి అమ్ములు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏఐటీయూ సీ జిల్లా కార్యా యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 10 వేలు రూపాయలు జీతం వస్తోంది రికార్డులు 3500 రూపాయలు పెట్టి కొనండని ఆశాలను నోడల్ ఆఫీసర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు బెదిరిస్తున్నారు. అప్పు తెచ్చి ఆశాలు రికార్డులు కొనుగోలు చేయాలనా అని వారు అధికారులను ప్రశ్నించారు. ఈ నెల 9వ తేదీ ఉగాది, 11వ తేదీ రంజాన్ పండుగలు ఉన్న ఇంతవరకు ఆశాలకు వేతనం ఇవ్వకపోవ డం ఆశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఆశాలను బలవంత పెట్టి, భయపెట్టి సంబంధము లేని పనులు చేయించుకునే అధికారులు వేతనాలు ఇవ్వా లన్న ఆలోచన లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. తక్షణం వేతనాలు చెల్లించకపోతే ఆందోళన చేపడుతామని వారు ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరిం చారు. ఈ విలేఖరుల సమావేశంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దఅనసూయ, జిల్లా నాయకులు వరలక్ష్మి, అనిత, సుధారాణి పాల్గొన్నారు.

తెలుగు స్కాలర్ మనోహర్‌కు వైవీయూ డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాల యం తెలుగు శాఖ స్కాలర్ స్కాలర్ పిల్లిముక్కల మనోహర్ కు వైవియు డాక్టరేట్ ను ప్రకటిం చింది. తెలుగుశాఖ ఆచార్య జి. పార్వతీ పర్యవేక్షణలో "రాయలసీమ నవల - దళిత జీవన చిత్రణ (1981 నుండి 2015 వరకు)" అనే అంశం పై పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంధాన్ని విశ్వవిద్యాలయ పరీక్షలు విభాగానికి సమర్పిం చారు. వైవియు ఉపకులపతి ఆచార్యులు చింతా సుధాకర్ మార్గదర్శకంలో నియమితులైన నిపుణుల బృందం మనోహర్ రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ కు అర్హత ఉందంటూ ధ్రువీకరించారు. ఈ మేరకు మనోహర్‌కు డాక్టర్ (ప్రొసీడింగ్స్) ను వైవియూ పరీక్ష నిర్వహణ అధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి జారీ చేశారు. స్కాలర్ మనోహర్ రాసిన పలు పరిశోధన పత్రాలు జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా పరిశోధ కుని వైవియూ వీసీ ఆచార్య చింత సుధాకర్, కులసచివుల ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి, ఉప ప్రధానాచార్యు లు షావలిఖాన్ తెలుగు శాఖ ఆచార్యులు, పరిశోధనక విద్యార్థులు అభినందించారు.

స్వార్థ రాజకీయాలకు పెన్షన్ దారులను బలి చేయొద్దు: సీపీఐ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పెన్షన్ దారుల ను మీ రాజకీయ స్వార్థం కోసం బలి చేయొద్దని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక సిపిఐ జిల్లా పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయ సిబ్బంది ఉన్నప్పటికీ మీ యొక్క స్వార్థ రాజకీయాల కోసం వికలాంగు వితంతు వృద్యాప పింఛనుదారులను మండుతున్న ఎండల్లో సచివాలయాలు చుట్టూ తిప్పుకుంటూ సకాలంలో పెన్షన్ ఇవ్వకుండా వడ దెబ్బకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో పెన్షన్ దారులకు డబ్బులు చెల్లించ కుండా జాప్యం చేయడంతో సిబ్బంది వాయిదాల పద్ధతిలో తిప్పుకోవడంతో వృద్ధులు వితంతువులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సుధీర్ కుమార్, జక్కుల వెంకటేశు సిపిఐ సీనియర్ నాయకులు పలమనేరు వెంకటేశు పాల్గొన్నారు.

జగన్ అధికారంలోకి వస్తే రైతులకు ఉరితాళ్లే: బీటెక్ రవి

విశాలాంధ్ర-లింగాల: జగన్ మరోసారి అధికారంలోకి వస్తే రైతుల కు ఉరితాళ్లేనని పులివెందుల అసెంబ్లీ టీడీపీ (కూటమి) అభ్యర్థి బిటెక్ రవి తీవ్రస్థాయిలో విమర్శిం చారు. లింగాల మండలం ఎగువ పల్లి గ్రామంలో గురు వారం ఆయన కూటమి నాయకులు భరత్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి, బిజెపి తరపున శశిభూషణ్‌రెడ్డి, భానుప్రకాష్‌ల తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మేనిఫెస్టో వివరాల ను ఆయన వివరించారు. అనంతరం మాట్లాడుతూ రైతాం గాన్ని ఆదు కోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆధునిక సాంకేతిక వ్యవసాయ రంగంలో రైతులు డ్రిప్ పద్ధతిని అలవాటు చేసుకున్నారని, కానీ జగన్‌రెడ్డి సర్కారు డ్రిప్ పరికరాలు అందించకుండా కాలయాపన చేసిందన్నా రు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు డ్రిప్ పరికరాల ను అందజేశామన్నారు. పంటలబీమా, నష్టపరిహారం అందించ డంలో జగన్‌రెడ్డి శూన్యహస్తం చూపారన్నా రు. అలాగే తాము అధికారం లోకి రాగా నే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ఎన్ని కల ముందు నమ్మ బలికిన జగన్ తీరా అధికా రంలోకి వచ్చిన తర్వాత పదేపదే పెంచారని ధ్వజ మెత్తారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానా లను జగన్ విస్మరించారని దుయ్యబట్టారు. రైతు సంక్షేమం కోసమని చెప్పుకునే జగన్ ఏ ఒక్క మేలు చేయలేదని ఆయన ఆరోపించారు. జగన్‌కు మళ్లీ అధికారం కట్టబెడితే కరెంటు బిల్లు నెలకు రూ.30 వేలు చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో దాడులు చేయించడం, అక్రమ కేసులు బనాయించడం కూల్చివేతలు తదితర వాటివైపే జగన్ మొగ్గుచూపారని ఆరోపించారు. రానున్నది టీడీపీ ప్రభుత్వ మేనన్నారు. వచ్చే నెలలో జరుగనున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా తనను కడప లోక్‌సభ అభ్యర్థిగా భూపేష్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు

విశాలాంధ్ర-గాలివీడు: టీడీపీ తోనే రాష్ట్ర భవిష్య త్తు సాధ్య మని రాయ చోటి టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని చీమల చెరువుపల్లి, కమలామర్రి గ్రామాల్లో కార్యకర్తలు సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను దుయ్యబట్టారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగించిందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని అందరూ కలిసికట్టుగా అంతమొందించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ గ్రామస్థాయి నుంచి 40 రోజులు కష్టపడి పనిచేసి ఆయా బూతుల్లో మెజార్టీ తీసుకురావడానికి కృషి చెయ్యలన్నారు. వైసిపి వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గాలివీడు మండలంలో నెలకొన్న సమస్యలను పట్టించుకోకుండా తన సొంత లాభం కోసం ప్రయత్నం చేశాడని ఎద్దేవా చేశారు. వెలిగల్లు ప్రాజెక్టులో నీళ్లు ఉన్నప్పటికీ గ్రామాలకు మంచి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంలో విఫలమయ్యాడన్నారు. తనపై విశ్వాసం వుంచి ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానన్నా రు. అనంతరం రాముడు సమక్షంలో పలువురు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని చదిపిరాళ్ల గ్రామంలో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి రవి రెడ్డి తనయు రామ్మత రెడ్డి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గండి భారతి సర్పంచ్ నాగ రత్నమ్మ ఎంపీటీసీ ప్రభావతమ్మ తో కలిసి ఆ గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా రామ్మత రెడ్డి మాట్లా డుతూ చంద్రబాబు నాయుడు వస్తే ప్రజలకు ఇబ్బందులు తప్ప ఉన్నారు అంతకుముందే ఆ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్పిపి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటెయ్యండి ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి. జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్ సి పుల్లారెడ్డి పి వి కృష్ణారెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి నగర వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాస్ రెడ్డి రాజోలు నిఖిల్ రెడ్డి పైజులు ఇర్ఫాన్ భాష గౌస్ మున్నా మాజీ జడ్పిటిసి మస్తానయ్య భాస్కర్ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింఛను కోసం బలవుతున్న వృద్ధులు

ఎన్నికల కమిషన్ ఆదేశాలు అలా- క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా

విశాలాంధ్ర -రామసముద్రం: పించన్ కోసం పండుటాకుల బతు కులు గాల్లో కలిసిపోతున్నాయి ఎన్ని కల కమిషన్ సచివాలయ ఉద్యోగులు నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు ప్రత్యేక ప్రతిభావంతులకు ఇంటి వద్దకే పించన్ అందించాలని ఆదేశించినా క్షేత్రస్థాయిలో పరిస్థితి మరొక విధంగా ఉంది. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం లో పింఛనుదారుల పరిస్థితి గద్ద పరిస్థితిగా ఉందని ప్రజ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రమైన రామ సముద్రం గాజుల నగరానికి చెందిన లేట్ రామచంద్రప్ప భార్య ఈశ్వరమ్మ గురువారం ఉదయం 10 గంటలకు పింఛన్ కోసం తన కుమారుడు నరసింహులు ఆటోలో వెళ్ళింది. రెండు రోజుల నుండి ఆసుపత్రికి వెళ్లేందుకు డబ్బులు లేక అనారోగ్యం కారణంగా పింఛను కోసం ఎదురుచూసి ఇవ్వకపోవడంతో సచివాలయం వద్దకే వెళ్ళింది. పింఛను తీసుకోకుండానే మృతి చెందింది నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈశ్వరమ్మ మృతితో వారి కుటుంబంలో విషాదఛాయ లు అలుముకున్నా యి. అంతే కాకుండా పెద్దకుర పల్లి పంచా యతీలో 90సంవ త్సరాలు వయ స్సు ఉన్న తిరుమల రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కృష్ణమ్మ బసవన్న కట్టకు చెందిన మొగిల్లమ్మ అలాగే పెద్ద కురపల్లికి చెందిన ఆరెప్ప ఒక ప్రమాదంలో తన కుడికాలు పోగొట్టుకొని కృత్రిమ కాలుపై నడిచి వచ్చి పించను తీసుకున్నాడు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి పింఛన్ల పంపిణీలో%% ఉన్నతాధికా రుల పర్యవేక్షణ లోపమా లేక కొందరు సచివాలయ ఉద్యో గుల నిర్లక్ష్యమా అనేది తేలాల్సి ఉంది ఇప్పటికైనా సంబం ధిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యేక ప్రతిభావం తులకు వయసు పైబడిన వృద్ధులకు ఇళ్ల వద్దకే పింఛన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

నారా భువనేశ్వరిని కలిసిన టి.ఎన్.ఎస్.ఎఫ్ నేతలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా గురు వారం కడపకు విచ్చేసిన నారా భువనే శ్వరిని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, ఎటూరి లోకేష్, విశ్వనాథ్, అక్షయ్ కుమార్ రెడ్డి, శీను కలిశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా రథసారధి రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి నాయకత్వాన కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి రెడ్డితో పాటు జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టిడిపి జెండా ఎగురవేయడంలో యువత విద్యార్థులు కీలకంగా పనిచేసేటందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. చైతన్యవం తమైన యువత, విద్యార్థులు మాకు విజనరి లీడర్ కావాలి ప్రిజనరీ లీడర్ వద్దు మై ఫస్ట్ ఓట్ ఫర్ సి.బి.ఎన్ అని ముక్తకంఠంతో నినదిస్తున్నారని తెలిపా రు. రాష్ట్రానికి చంద్రబాబును ముఖ్య మంత్రి చేసుకోవడమే టీఎన్ఎస్ఎఫ్ లక్ష్యమని తెలిపారు.

పింఛన్ల పంపిణీలో అధికారుల జాప్యం తగదు

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పింఛన్ల పం పిణీలో అధికారులు జాప్యం చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. గురువారం నెహ్రూ రోడ్డు లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వరద మాట్లాడుతూ ఇంకా 25శాతం పింఛ న్లు అధికారులు పంపిణీ చేయాలని, డబ్బు లేకనే మరి, పింఛన్లు పంపిణి జాప్యం గతంలో లాగానే పింఛన్లు పంపిణి చేయాలని అన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి షర్మిల గురించి మాట్లాడటం సరికాదన్నారు. అది వారి కుటుంబ సభ్యుల సమస్య అని, వారు మాట్లాడుకుంటారని, వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి 8వ ముద్దాయిగా పేర్కొంటే అరెస్ట్ చేసేందుకు వెళ్తే జగనే కేంద్రం వద్ద మోకరిల్లి అరెస్ట్ చేయకుండా ఆపారన్నారు. దస్తగిరి మీద కోర్టులో వాంగ్మూలం ఇచ్చార న్నారు. వివేకా హత్యలో అవినాష్ రెడ్డి ఏమిటో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు అని, ఇంకా ప్రజలను మభ్యపెట్టడం తగదన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ మహేశ్వర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.